నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | 12 పేజీలు



## ప్రభుత్వ పథకాలకు పనికిరాని

# కొత్త రేషన్ కార్డులు







### - పాత రేషన్ కార్డులో ఆధార్ లింక్‌తో ప్రభుత్వ పథకాలకు దూరం

**సూర్య కోనరావుపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఆచరణలో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.ఏళ్ల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురుచూసి, చేతికికార్డు వస్తే తమకు పథకాలు అందుతాయని, ఆశపడ్డ సామాన్యుడికి ఈ ప్రభుత్వం కేవలం బియ్యం కార్డును మాత్రమే మిగిల్చింది. కొత్తగా కార్డులు ఇచ్చామన్న ఆర్భాటంతప్ప, ఆ కార్డుతో అందాల్సిన అసలైన ప్రభుత్వ పథకాలుమాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన ఆచరణలో కొత్త కార్డుదారులకు చేదు అనుభవాన్ని మిగులుస్తోంది. 2లో

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా ఎం. చిత్రా మిశ్రా, ఐఏఎస్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా ఎం. చిత్రా మిశ్రా, ఐఏఎస్ నియమితుల య్యారు. 2019 బ్యాచ్ తెలంగాణ కేడర్‌కు చెందిన ఆమె ఎం. చిత్రా మిశ్రా 2020--21 సంవత్సరాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలో శిక్షణ పూర్తి చేశారు. అనంతరం జూన్ 2021 నుంచి ఫిబ్రవరి 2024 వరకు నిజామాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా సేవలందిం చారు. అదే సమయంలో సెప్టెంబర్ 2021 నుంచి జూలై 2023 వరకు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా పూర్తి అదనపు (మిగతా 2లో)

## ఫర్టిలైజర్ యాప్‌తో అవస్థలు

### - అన్నదాతకు అవగాహన కరువు
### - స్మార్ట్ ఫోన్ లేని రైతులే ఎక్కువ
### - యూరియా దొరకక రైతన్నకు తప్పని తిప్పలు

**సూర్య గంభీరావుపేట**

**ఫర్టిలైజర్ యాప్‌తో యూరియా బుకింగ్ కోసం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ తో రైతులకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఓటిపి సమస్యలు స్మార్ట్ ఫోన్ పరిజ్ఞానం లేకపోవడం, భూ యజమా నులపై ఆధారపడటంతో కవులు రైతులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. యాప్‌లో స్టాక్ అప్లోడ్ చేసిన పదిహేను నిమిషాలకే ఖాళీ అవ్వడం, 48 గంటల్లో తీసుకోకపోతే బుకింగ్ రద్దు కావడం వంటివి సమస్యలుగా మారుతున్నాయి.**




**- యూరియా బుకింగ్ కోసం అవస్థలు**

ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుక్ చేసిన రైతులకు మాత్రమే యూరియా బస్తాలు దొరుకుతున్నాయి. మిగతావారు నిత్యం ఫర్టిలైజర్ షాపుల ముందు పడిగాపులు కాస్తున్నారు. అంతేకాకుండా యూరియా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు అయిపోతుందో తెలియడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా మాత్రమే యూరియా గురించి తెలుస్తుండడంతో చదువురాని మాకు యూరియా ఎలా అందేదని చెప్పు వాపోతున్నారు.

**- ఫర్టిలైజర్ యాప్ వల్ల ఎదురయ్యే ప్రధాన సమస్యలు..**

చదువుకోలేని రైతులకు స్మార్ట్ ఫోన్ లేకపోవడం, ఓటిపి సమస్యలు, కౌలు రైతులు యజమానులకు ఫోన్ చేసి ఓటిపి పొందడంతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. చదువు రాని రైతులు ఇతరులపై ఆధారపడటం వలన స్టాక్ తొందరగా అయిపోవడంతో యూరియా అందకపోవడం, యాప్ లో స్టాక్ చూపించిన వెంటనే నిమిషాల్లో యూరియాలో యూరియా బస్తాలు అయి పోవడం వల్ల రైతులు హైదరాబాద్లో దుకాణాల వద్ద గంట గంటల తరబడి నిలబడాల్సి (మిగతా 2లో)

## గోదావరి పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

### - అన్ని రకాల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు కట్టుదిట్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికా రులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే (మిగతా 2లో)



సూర్య
శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

# ప్రభుత్వ పథకాలకు పనికిరాని కొత్త రేషన్ కార్డులు

**సూర్య కోనరావుపేట**

**- సాంకేతిక సమస్యలు - పథకాలకు గండి**

ప్రభుత్వం కొత్తగా కార్డులు మంజూరు చేసినప్పటికీ, సాంకేతిక కారణాలు లబ్ధిదారుల పాలిట శాపంగా మారాయి. కొత్త రేషన్ కార్డ్స్ పొందిన చాలా మంది గతంలో పాత రేషన్ కార్డుల్లో (తల్లిదండ్రుల లేదా ఉమ్మడి కుటుంబాల కార్డుల్లో) సభ్యులుగా ఉన్నారు. గతంలో వీరు పాత కార్డుల ద్వారానే ప్రజా పాలన దరఖాస్తులు చేసుకున్నారు. అప్పట్లో ఆధార్ నంబర్లు పాత కార్డుతో అనుసంధానమై ఉండటంతో, ప్రభుత్వ డేటాబేస్ లో వారు పాత రేషన్ కార్డు లబ్ధిదారులుగానే రికార్డ్ అయ్యారు. ఇప్పుడు కొత్తగా విడిపోయి సపరేట్ కార్డు తీసుకున్నా, ఆధార్ డేటా పాత దరఖాస్తుతో ఫీడ్ అయి ఉండటంతో, కొత్త కార్డుపై గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు వర్తించడం లేదని
పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- రేషన్ తప్ప పథకాలు శూన్యం**

గతంలో పాత కార్డుల్లో ఉన్నప్పుడు బియ్యంవచ్చేవి. ఇప్పుడు విడిపోయి కొత్త కార్డు తీసుకున్నా అవే బియ్యం వస్తున్నాయి తప్ప ప్రభుత్వం కొత్తగా ఇచ్చే గృహజ్యోతి (ఉచిత విద్యుత్) గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల ప్రయోజనం కలగడం లేదు అని లబ్ధిదారులు వాపోతున్నారు. రేషన్ కార్డులు కేవలం బియ్యం కార్డులుగానే మిగిలిపోతున్నాయని, పథకాల అమలులో నిరుపేదలను మోసం చేస్తుందని విమర్శలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఆరు గ్యారెంటీలలో భాగంగా వచ్చే ప్రభుత్వ పథకాలు కొత్తగా రేషన్ కార్డ్ పొందిన తమకు వర్తించవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




**- కొత్త కార్డులు వచ్చాయని సంతోషం కరువాయే.**

కొత్త కార్డులు వచ్చిన వారు సంతోషంతో ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతుంటే, ఇప్పటికే మీ డేటా వేరే కార్డ్ కు అనుసంధానమయ్యిందని, సాంకేతిక సమస్యలు ఉన్నాయని అనే సమాధానాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి అర్హులైన ప్రతి కుటుంబానికి అన్ని పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో కొత్త రేషన్ కార్డుల జారీ కేవలం పేరుకే పరిమితమై, పేదల ఆశలు నీరుగారిపోతాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**పత్రిక ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా , కొడుముంజ వనిత, భర్త: రాజు. నివాసము సీతారాంపూర్ కరీంనగర్ గారు, కరీంనగర్ జిల్లా మరియు మల్కాపూర్ మండలంలోని భూమి సర్వే నెంబరు 258 లో విస్తీర్ణం 155.00 చ "గ"లు, దానిని నారోజు మహేష్‌కి అమ్మినారు. నా రోజు మహేష్ దగ్గర నుండి పాలోజు విద్యాసాగర్, పాలోజు రాజేందర్ , కరీంనగర్ కిసాన్ నగర్ వాస్తవ్యులు . కొనుగోలు చేస్తున్నారు .
పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఎవరైనా ఎలాంటి హక్కులు ,వాటాలు, తనక, చట్టపరమైన చిక్కులు ,లేదా, అభ్యంతరాలు, ఉంటే ఈ ప్రకటన వెలువడిన రోజు నుండి ,25/02/2026 ఈ తేదీ నుండి, ఏడు రోజుల లోపు ,ఆధారాలతో మాకు తెలియజేయవలెను. ఈ 03/03/2026 సమయానికి ఎవరైనా అభ్యంతరాలు తెలపకపోతే, ఆ ఆస్తి నిర్దిష్టమైనది, ( clear title ) అని భావించి మేము అమ్మకము /కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాము ఆ తర్వాత వచ్చే అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోము.
Contact number :- 9989244264

**గమనిక**

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిం దిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటన దారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైము లతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# భూభారతి రిజిస్ట్రేషన్లలో కిరికిరి?

## - రైతుల ఆవేదన - మండల తహసిల్దార్ కార్యాలయంపై ఆరోపణలు

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో భూ రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకుని వచ్చిన వారిని భూభారతి ఆపరేటర్, తహసిల్దార్ అనవసర ప్రశ్నలు అడుగుతూ, కొర్రీలు పెడుతూ వేధిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి, దళారుల వ్యవస్థను నిర్మూలించేందుకు 2020 అక్టోబర్ 29న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్‌ను ప్రారంభించారు. భూ రిజిస్ట్రేషన్లు పారదర్శకంగా, వేగంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అయితే ధరణి అమలులో సమస్యలు ఉన్నాయని ఆరోపిస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2025 ఏప్రిల్ 14న భూభారతి పోర్టల్‌ను ప్రారంభించారు.
అయితే ధరణి నుండి భూభారతి వరకు వ్యవస్థ మారినా, కొందరు ఆపరేటర్లు, తహసిల్దార్లు పాత పద్ధతులనే కొనసాగిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని వచ్చిన వారిని "ఎవరి ద్వారా బుక్ చేశావు? ఎంత డబ్బు ఇచ్చావు? తహసిల్దార్‌ను అడగకుండా ఎందుకు బుక్ చేశావు?" అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారని అంటున్నారు. పాన్ కార్డు లేదని, ఆధార్ కార్డులో అక్షర దోషాలున్నాయని, తహసిల్దార్ అనుమతి తీసుకురావాలని కోరుతూ రిజిస్ట్రేషన్లు ఆలస్యం చేస్తున్నారని చెబుతున్నారు. ఉదయం పూర్తయిన రిజిస్ట్రేషన్లకు సాయంత్రం ఐదు గంటల తర్వాతే ధ్రువపత్రాలు ఇస్తున్నారని, మార్టిగేజ్ విడుదల, గిఫ్ట్ డీడ్, రీ-మార్టిగేజ్ వంటి పనుల్లో కూడా అనవసర ఆంక్షలు విధిస్తున్నారని బాధితులు పేర్కొన్నారు. ఫామ్-60తో గతంలో రిజిస్ట్రేషన్లు చేసినా, ఇప్పుడు పాన్ కార్డు తప్పనిసరి అంటూ తిరస్కరిస్తున్నారని తెలిపారు. సొసైటీ రుణాల కోసం పహానీలు కావాలంటే అదనపు ఖర్చులు అడుగుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. కార్యాల యానికి వచ్చే మహిళలకు మరుగుదొడ్లు సైతం ఉపయోగించనివ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతి ఆపరేటర్ లేకపోవడం, అధికా రులు మధ్యలో వెళ్లిపోవడం వల్ల రైతులు మరుసటి రోజు మళ్లీ రావాల్సి వస్తోందని వాపోతు న్నారు. భూభారతి చట్టంలో లేని ఆంక్షలు విధిస్తూ రైతులను భయభ్రాంతు లకు గురి చేస్తున్న అంశంపై జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి, రిజిస్ట్రేషన్లు,




మ్యూటేషన్లు, మార్టిగేజు లు చేసుకున్న రైతులను విచారించి తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**తహసిల్దార్,ఆపరేటర్ ఇద్దరు ఇబ్బందులకు గురి చేశారు**



నా సొంత డబ్బులతో కొన్న వ్యవసాయ భూమి నా మైనర్ కుమారునికి రిజిస్ట్రేషన్ కొరకు స్లాట్ బుక్ చేశాను. మైనర్ కుమారునికి పాన్ కార్డు లేదు కదా, నీ పేరు మీద చేసుకో, లేదంటే నీ భార్య పేరు మీద చేసుకో మైనర్ కు ఎందుకు అంటూ ఇబ్బందులకు గురి చేస్తే నా ఇష్టం ఎవరికైనా చేసుకుంటాను అనడంతో నీ కుమారునికి పాన్ కార్డు తీసుకుంటేనే రిజిస్ట్రేషన్ చేస్తా లేకుంటే లేదని మొండికేయడంతో పాన్ కార్డు లేకుంటే ఫామ్ 60 ద్వారా చేయొచ్చు గత తహసిల్దార్లు చేశారు అన్నా వినిపించుకోకపోవడంతో పాన్ కార్డు తీసుకున్న కూడా మరో రెండు రోజులు రోజులు తిప్పించి ఇబ్బందులు చేసి మరి రిజిస్ట్రేషన్ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఒకే రోజు రిజిస్ట్రేషన్ అయిపోయేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.
**- తొంటి భీరయ్య, రైతు చీమల పేట**

**రిజిస్ట్రేషన్ల ప్రక్రియ గతంలో మాదిరిగా వేగవంతం చేయాలి.**



ఉ.10.30 నుండి సా,5.45 వరకు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ అయిపోయిన తర్వాత కూడా ఆపరేటర్ అందరికి ఒకేసారి సాయంత్రం ధ్రువపత్రాలు ఇస్తున్నారు. గతంలో మాదిరిగా రిజిస్ట్రేషన్ అయిపోయిన వెంటనే ధ్రువపత్రాలు ఇవ్వాలి. **- జెట్టి సతీష్,ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు**

**తహసిల్దార్ ఫంక్షన్ ఉన్నదని రిజిస్ట్రేషన్ చేయకుండా వెళ్లిపోయారు.**



నా వ్యవసాయ క్షేత్ర అభివృద్ధి కొరకు కేడీసీసీ బ్యాంకు ద్వారా రుణం పొందుటకై మార్టిగేజ్ లోన్ కొరకు స్లాట్ బుక్ చేసుకుంటే అన్ని ధ్రువపత్రాలు ఉన్న మూడు రోజులు ఆఫీస్ దగ్గర ఉన్న నా టైం వచ్చే వరకు మ 2.20ని,లకు ఫంక్షన్ ఉన్నదని తహసిల్దార్ వెళ్లిపోవడంతో తొందరగానే వస్తాడని ఐదు గంటల వరకు ఉండి వెళ్ళిపోయాం . తహసిల్దార్ వెళ్ళిపోతే మరొక అధికారి రిజిస్ట్రేషన్, మార్ట్ గేజ్ , మ్యూటెషన్లు చేసేలా ఏర్పాటుచేసి రైతులకు అండగా నిలవాలి. - **జంగం సతీష్, రైతు అబ్బాపూర్**

**అన్ని ధ్రువ పత్రాలు ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా రిజిస్ట్రేషన్లు చేయాలి.**



మా వ్యవసాయ క్షేత్ర అభివృద్ధి కొరకు కేడీసీసీ బ్యాంకు ద్వారా మార్టిగేజ్ లోన్ కొరకు స్లాట్ బుక్ చేసుకుంటే ఆపరేటర్, తహసిల్దార్ ఇదివరకు ఎక్కడ ఎప్పుడు లేని నిబంధనలు చెప్పుతూ ఇదివరకే నీకు మార్టిగేజ్ లోన్ ఉన్నది. మళ్లీ చేయను అంటూ ఇబ్బందులకు గురి చేశారు. బ్యాంకు వాళ్లు వచ్చి మేం ఆమోదిస్తామని లెటర్ ఇచ్చినా కూడా మార్టిగేజ్ చేయకుంటే బంగారం తాకట్టు పెట్టి, అప్పులు తెచ్చి అష్ట కష్టాలు పడి మార్టిగేజ్ రిలీజ్ చేసుకున్న తర్వాతే ముప్పు తిప్పలు పెట్టి మార్టిగేజ్ చేశారు. రైతులకు ఇబ్బందులు పెట్టకుండా భూభారతి నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి. **- నేవూరి మల్లేశం, రైతు తెలుకుంట**

## ఫర్టిలైజర్ యాప్ తో అవస్థలు

**(మొదటి పేజీ తరువాయి)**

వస్తోందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**నాకు పెద్ద ఫోను లేకపాయే యూరియా ఎట్లా**



నాది గంభీరావుపేట నాకు చదువు రాదు,పెద్ద ఫోను లేదు.యూరియా కోసం వస్తే ఆన్లైన్లో బుక్ చేసుకోమని చెబుతున్నారు. నాకు చదువు రాదాయే మరి నేను యూరియా ఎలా బుక్ చేసుకోవాలి. పెద్ద ఫోన్ కొంటె రైతుకు ఆర్థిక భారమే కదా? ఇంతకుముందు లాగానే నేరుగా యూరియా అందిస్తే బాగుంటుంది.

**- రాజం, రైతు, గంభీరావుపేట**

## గోదావరి పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, ఈఈ ఆర్ అండ్ బి, ఈఈ మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా ఎం. చిత్రా మిశ్రా, ఐఏఎస్

**(మొదటి పేజీ తరువాయి)**

బాధ్యతలు (FAC) నిర్వర్తించారు. తరువాత ఫిబ్రవరి 2024 నుంచి ఫిబ్రవరి 2026 వరకు ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటిడిఎ (ITDA) ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పనిచేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆమె చేసిన కృషి విశేషంగా గుర్తింపు పొందినారు. సంగారెడ్డి జిల్లా వాసి అయిన ఎం. చిత్రా మిశ్రా ప్రస్తుతం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## బోరింగ్ మరమ్మత్తులను పరిశీలించిన ఏఈ

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో వేసవి కాలం నీటి ఎద్దడి అరికట్టుటకు సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ఆధ్వర్యంలో బోరింగ్ మరమ్మత్తులను చేపట్టారు. ఈ పనులను ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ పనులను పర్యవేక్షించారు.

# పసి పాప మృతికి కారకులను శిక్షించాలి

**- నాగర్ కర్నూల్ ఘటనను నిరసిస్తూ గంభీరావుపేటలో రజకుల ఆందోళన**

**- కొవ్వొత్తుల ర్యాలీ, నివాళులు అర్పించిన బహుజన నాయకులు**

**సూర్య, గంభీరావుపేట**

నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై దాడిచేసి, రెండు నెలల పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మండల రజక సంఘం అధ్యక్షుడు మహేందర్, డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీగా వెళ్లి తెలంగాణ స్తూపం వద్ద పసిపాప మృతికి నివాళులు అర్పించారు.. ఈ




సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన మల్లన్న జాతర సందర్భంగా ఆలయం లోకి రజకులు టికెట్ లేకుండా ప్రవేశించారని నెపంతో అక్కడి అగ్ర వర్ణాల వారు దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ దాడిలో రెండు నెలల పసిపాప మృతి అగ్రవర్ణాల దౌర్జన్యానికి నిదర్శనమని వారు మండిపడ్డారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘం అధ్యక్షుడు గూడెపు బాలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్కటం తిరుపతి, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు గంట అశోక్ మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ రజక సంఘం సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన చదువు

**- మండల విద్యాధికారి. సి హెచ్. శ్రీనివాస్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన చదువు అందుతుందని,అందుకు నిదర్శనమే పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తున్నట్లు మండల విద్యాధికారి సిహెచ్. శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్పెల్ బి, పద్యాలపోటీల్లో విజేతలు గా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్య అందుతుందన్నారు.స్పెల్ బీలో విజేతలను అభినందించారు. ప్రథమ బహుమతి ఎంపిపిఎస్ గాలిపెల్లి,ద్వితీయ బహుమతి ఎంపిపిఎస్ ముస్కానిపేట తృతీయ బహుమతి ఎంపిపిఎస్ పెద్దలింగాపూర్, ఎంపిపిఎస్ జంగారెడ్డిపల్లి విద్యార్థులు గెలుపొందారు. పద్యాలపోటీలో ప్రథమ బహుమతి ఆరుషా, కందికట్కూర్ ద్వితీయ బహుమతి శ్యాం కుమార్, కందికట్కూర్ ఎస్సీ కాలనీ తృతీయ బహుమతి బిందుశ్రీ పీఎస్ కందికట్కూర్ గెలుపొందారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎమ్ ప్రేమలత,సందీప్ రెడ్డి ,బాలగౌడ్ ,రామంలింగారెడ్డి, రవీందర్ రెడ్డి, బ్రహ్మం ,రాజు ,రమేష్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

**సూర్య, బోయినపల్లి**



మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బహుమతుల అందజేత ; నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశం పై వ్యాస రచన పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతు లను ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోగాను కృషి చేసిన మహోన్నత మైన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను నేటి తరం విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ లో ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని తెలిపారు.నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరు ముందుకు తీసుకు వెళ్ళాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు అమిరీ శెట్టి భూమి రెడ్డి, నేతాజీ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఏడపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమ అగ్రవాల్

**–శుభాకాంక్షలు తెలియజేసిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా అధికారులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా కలెక్టర్ గా గరిమ అగ్రవా ల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి కలెక్టర్ గా గరిమ అగ్రవాల్ అక్టోబర్ 23 వ తేదీ 2025 న బాధ్యతలు స్వీకరిం చారు. కాగా ఇన్చార్జి కలెక్టర్ గా ఉన్న గరిమ అగ్రవాల్ ని కలెక్టర్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ కు అర్చకు లు ఆశీర్వచనం అందించారు.అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రావణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గాలిపల్లి లో ఉమ్మడి జిల్లా గ్రామీణ స్థాయి టోర్నమెంట్

**- నేటి నుండీ ఎల్లుండి వరకు**

**సూర్య, ఇల్లంతకుంట.**

నేటి నుండీ ఎల్లుండి వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో ఈ తరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఎస్పీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు క్రీడాకారులు క్రీడా మైదానం కు చేరుకోవాలని, ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథులుగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరువుతున్నట్లు తెలిపారు.మొదటి రోజునుండే క్రీడలు వుంటాయని, క్రీడాకారులకు అన్నీ వసతులతో ఏర్పాటు భోజన సౌకర్యం వుంటుందని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి గా నగదు రూ. 15వేలు,ద్వితీయ బహుమతి రూ.10వేలు,తృతీయ బహుమతి రూ. 75 వందలు,నాల్గవ స్థానం లో నిలిచిన జట్టుకు రూ.5 వేలు,తోపాటు నాలుగు స్థానాల జట్లకు ట్రోఫీలను అందించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులందరు సమయపాలన పాటించి ఎంపైర్ నిర్ణయాన్ని గౌరవించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు,ఇట్టి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్పకుండా స్వంత గ్రామానికి చెందిన వారై ఉండాలని ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, తంగళ్లపల్లి**



తపాలా శాఖ నిర్వహిస్తున్న పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోగలరని గ్రామీణ డాక్ సేవక్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ప్రసన్న అన్నారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో ప్రజలకు పోస్టల్ పథకాలపై ఆమె గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెగ్యులర్ సేవింగ్ ఖాతా, సేవింగ్స్ బ్యాంకు ప్రీమియం ఖాతా, గ్రామీణ తపాలా జీవిత బీమా, సుకన్య సమృద్ధి ఖాతా, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ వంటి వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గధగోని సాగర్,అమరగొండ ప్రభుదాస్, మూర్తి మైపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సర్పంచ్

**- లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందజేత**

**- గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హామీ**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలోని గన్నేవారిపల్లె గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను నూతన సర్పంచ్ రేస్ రఘు ఘనంగా ప్రారంభించారు.గ్రామంలోని పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఇళ్ల నిర్మాణం నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.గ్రామ అభివృద్ధి దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.సొంత ఇంటి కల నెరవేరిందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.హౌసింగ్ ఏఈ మనీష్,ఉప సర్పంచ్ కోదాటి రాజు,గ్రామపంచాయతీ సెక్రెటరీ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గన్నే ఆంజనేయులు,వార్డు సభ్యులు రమవత్ రజిత శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

## కేటీఆర్ నాయకత్వం మున్సిపల్ ఎన్నికల్లో తేటతెల్లమైంది

**-టోనీ**

**సూర్య, తంగళ్లపల్లి:**



కేటీఆర్ నాయకత్వం మున్సిపల్ ఎన్నికల్లో తేటతెల్లమైందని కాంగ్రెస్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు టోని అన్నారు తంగళ్ళపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.. 116 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగగా 97 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ గెలిచిందన్నారు. కేటీఆర్ రాష్ట్ర నాయకుడు కాదు సిరిసిల్ల గల్లీ నాయకుడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పై విషం చిమ్మే కార్యక్రమాలకు కేటీఆర్ చెప్పుచేతల్లో ఉండే కొందరు మూర్ఖులు పూనుకున్నారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజల చేత మన్ననలు పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల భూపతి, రాజశేఖర్, శ్రీనివాస రెడ్డి, రాజు, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 4


# బ్రతుకులు మారని మేరు(దర్జీ) జీవితాలు

## - నేడు టైలర్స్ డే

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఆధునిక ప్రపంచంలో ప్రతిదీ కృతిమ మేధాతో రూపుదిద్దుకుంటున్నదే.ఏ రంగం లోనైనా ఈ పరిస్థితి ఉన్నదనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ముఖ్యంగా అనాదిగా జీవిస్తున్న చేతి వృత్తుల జీవితాలు దిన దినం దిగజారి పోతున్నాయి.ఆ కోవలోకి చెందిన దుస్తులు కుట్టే మేరు(దర్జీ) కులస్థులది. మనిషికి జీవించేది లేదా కావాల్సిన ముఖ్యమైనవి కూడు, నీడ, గుడ్డ అనే సామెత ఉన్నది మనిషి మనుగడకు కావాల్సిన అతి ముఖ్యమైనవి తాను ధరించే దుస్తులే. సమాజ అవసరాలకు అతి ముఖ్యమైనవి కూడా.ఇట్టి దుస్తులు ను కుట్టే చేతి వృత్తి వారు మేరు(దర్జీ) వారు.ఒకప్పుడు గ్రామాల్లో కానీ, పట్టణాల్లో కానీ పండుగలకు, శుభాకార్యక్రమాలకు ఇలా ఏ అవసరానికైనా మేరు వారికీ చేతి నిండా పని ఉండేది.కుళ్ళలు, గౌన్లు, జాకెట్లు,లంగాలు, షార్టు,నెక్కర్లు, పాయింట్లు,సాఫరీ సూట్లు, చేతి సంచులు, బొంతలు ఇలా ప్రతి పని వీరికి చేతి నిండా పని ఉండేది.సాధారణ కుటుంబాల నుండి జామిందార్ల వరకు వీరికి ప్రత్యేకమైన గుర్తింపు అనేది ఉండేది.కానీ నేడు ఆ పరిస్థితులు లేకపోగా వీరి చేతి వృత్తి ఆదరణ లేక కనుమరుగయ్యే పరిస్థితిలో ఉన్నది. ఆధునిక యంత్రాలు, ఆధునిక ఫ్యాషన్లతో, రేడిమెడ్ వస్త్రాలు రావడం, రేడిమెడ్ దుకాణాల తో మేరు కుల వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఎదురైందని మేరు కులస్థులు ఆవేదన చెందుతున్నారు.దీనికి తోడు ప్రభుత్వాల నుండి వీరికి సరియైన ప్రోత్సాహం అందకపోవడం వల్ల కూడా వీరి వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది.కొన్ని రకాల వృత్తులకు సొసైటీ లు ఏర్పాటు చేసి, ఆ సొసైటీ లకు అందిస్తున్న పథకాలు వీరికి కూడా అందిస్తే వీరికి మేలు జరిగే అవకాశం ఉన్నది.ముఖ్యంగా ఈ కుల వృత్తి వారికీ సొసైటీ లు ఏర్పాటు చేయడం, ఆ సొసైటీ ల ద్వారా ప్రత్యేక పింఛన్లు అందజేయ డం, ఆరోగ్య బీమా సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం, ఆధునిక జూకి కుట్టు మిషన్లు అందజేయడం, ప్రత్యేక రేడిమెడ్ ఇండస్ట్రీలు రాయితీలతో ఏర్పాటు చేసి ప్రోత్సాహించడం,నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) లాంటి కోర్సులకి వీరికి ప్రత్యేకంగా రిజర్వసన్ కల్పించి వీరి జీవోనాపాధికి బాటలు వేయాలని, వెనుకబడిన తరగుతుల సంక్షేమ శాఖ తరపున ప్రత్యేక రుణాలు, యూనిట్లు అందివ్వాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో, కాలేజీలల్లో, హాస్టల్స్, హాస్పిటల్స్, ఇతర కార్మిక శాఖ ల్లో వాడే ఏకరూప దుస్తుల తయారీ ఈ మేరు కులస్తులకి ఇవ్వాలని వారు కోరడం జరుగుతుంది.

**ప్రభుత్వం మేరు కుల వృత్తికి సొసైటీలు ఏర్పాటు చేయాలి**

**-రాపర్తి. అశోక్ ,రాధిక లేడీస్ టేలర్, జగిత్యాల**



బీ. సి. కులాల్లో వివిధ చేతి వృత్తుల వారికీ ఉన్నట్టు మా మేరు కులస్థులకు సొసైటీలు ఏర్పాటు చేయాలి, తద్వారా బీమా సౌకర్యం, ప్రత్యేక రుణాలు,రేడిమెడ్ గార్మెంట్ ఇండస్ట్రీ లను ఏర్పాటు చేయడం, ప్రత్యేక పించన్లు అందివ్వా లి.దర్జీ వృత్తి వారికీ ప్రభుత్వ పథకాలు అందివ్వాలి

**- కర్నె అన్నపూర్ణ , కోరుట్ల**



దాదాపు ప్రతి ఇంటికో కుట్టు మిషను ఉండటం, యూట్యూబ్ లో చూస్తు కుట్టడం, ఆధునిక రేడిమెడ్ యంత్రాలు, వస్త్రాలు రావడం తో మాకు పనులు లేకుండా పోయింది.ప్రభుత్వ పరంగా ప్రత్యేక రుణాలు ఇవ్వాలి, ప్రభుత్వ పాఠశాలల్లో మహిళా సంఘాల ద్వారా కుట్టిస్తున్న డ్రెస్సులు గిట్టుబాటు ధర కాస్త పెంచి మాకు అవకాశం ఇవ్వాలి.

# డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహాలు వద్దు

## - ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగళి శ్రీపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రభుత్వం జారీ చేయబోయే డిజిటల్ హెల్త్ కార్డులపై అపోహాలు వద్దని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో పని చేస్తూ ఈనెల లో ఉద్యోగ విరమణ పొందుతున్న రాళ్ల బండి సావిత్రి మోహన్ రెడ్డిస్కూల్ అసిస్టెంట్ (సోషల్) సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హెల్త్ కార్డుల నిర్వహణ ప్రత్యేక ట్రస్ట్ ద్వారా నిర్వహణ ఉంటుందని వారన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్స్ కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులందరికీ ఈ స్కీము అన్లిమిటెడ్ గా వర్తిస్తుందని వారన్నారు. అదేవిధంగా సర్వీసు రూల్స్ కు



త్వరలోనే పరిష్కారం లభించి పదోన్నతులు వస్తాయని వారన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం శాసనమండలిలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, పిఆర్సి సాధన కోసం త్వరలోనే ఉద్యమిస్తామని అన్నారు.పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రభుత్వంపై పోరాడుతామని వారన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమే, సేవకు కాదు అని ఉద్యోగ విరమణ అనంతరం సేవ చేయాలని అన్నారు అనంతరం సావిత్రి సేవలను కొనియాడారు సావిత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు చంద్రకళ, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, పీ ఆర్ టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, అమ్మ అదర్శ పాఠశాల చైర్మన్ సుజాత, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున, జిటిఏ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

## - ఏర్పాట్లు సత్వరమే పూర్తి చేయాలి - బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీక్ష

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. గోదావరి నది తీర ప్రాంతాలు, లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణం, కళ్యాణ మండపం, బ్రహ్మ పుష్కరిణి, ఇసుక స్తంభం పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. పనులేమన్న మిగిలి ఉన్నట్లయితే సత్వరమే పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవముల (జాతర) ఏర్పాట్లపై గురువారం ధర్మపురి తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమన్వయ సమావేశంను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ తో



కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి శానిటేషన్, ఆరోగ్య శిబిరాలు అగ్నిమా పక సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, కేటాయించిన బాధ్యతలను అధికారులు సమర్ధవంతంగా , సమన్వయంతో నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో ఆర్టీవో, డి ఆర్డిఓ, డిపిఆర్ఓ, ఈఈ ఆర్డబ్ల్యూఎస్, సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్లు, దేవస్థాన ఈవో శ్రీనివాస్, కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, దేవస్థాన ఈవో, తహసీల్దార్ లు, ఎంపిడివోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 1న ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణకు ప్రవేశ పరీక్ష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, జగిత్యాల జిల్లా కేంద్రంలో 2025-26 కు గాను రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా బ్యాంకింగ్, ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి., అన్ని ఇతర పోటీ పరీక్షలకు ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సు , భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందించే ఉచిత శిక్షణ కార్యక్రమానికి ప్రవేశ పరీక్ష మార్చ్ 1 రోజు జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ అండ్ పిజి కాలేజిలో నిర్వహిస్తున్నట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆఫ్ లైన్ ద్వారా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడుతుందన్నారు. కావున జగిత్యాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరు హాల్ టికెట్లను ఝఝ.ంర్బఎఎఌఅతీఎశ్రీవ.ఆశీ.ఱఅ వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొని, తప్పనిసరిగా గంట ముందుగా, ఏదైనా గుర్తింపు పత్రాలు, హాల్ టికెట్, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటుగా హాల్ టికెట్ పై ఫోటో సరిగా కనిపించకపోతే అభ్యర్థులు ఫోటో అతికించి గెజిటెడ్ అటేస్టేషన్ చేసుకొని ప్రవేశ పరీక్షకు హాజరుకాగలరని కోరారు.

# 11 వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

## - పరిశీలించిన కౌన్సిలర్ మహేష్

**సూర్య మెట్పల్లి**



పట్టణంలోని 11వ వార్డులో బుధ వారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ పనులను వార్డు కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ పరిశీలించారు. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది వార్డులోని సంఘం హాస్పిటల్ ఏరియాలో పలు కాలనీల్లో మురికి కాలువలను శుభ్రం చేశారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించారు. రహదారులను శుభ్రం చేయించారు. వార్డును పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం అవసరమైన కృషి చేస్తామని కౌన్సిలర్ మహేష్ తెలిపారు.

# బొమ్మేన గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని బొమ్మేన గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ చిందశీ సుధాకర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో చెందిన వన్ హాస్పటల్ ఆద్వర్యంలో వైద్యులు మహేష్ రెడ్డి 150 మందిని పరీక్షించారు. బిపి,షుగర్ వంటి రోగాలకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేసి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిడుగు తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు బాలే నీల కంఠం, కడారి స్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

## -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది

**సూర్య - కథలాపూర్**



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని గురు వారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసిన ఆనంతరం మాట్లాడారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సర్పంచి న్యావనంది శేఖర్, జవ్వాజి రవి, కల్లెడ గంగాధర్, పులి హరి ప్రసాద్ , ఉప సర్పంచ్ చెట్ప పల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనుల నాణ్యతలో అధికారులదే పూర్తి బాధ్యత

**-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య - ఎలిగేడు**

గ్రామీణ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించాల్సిన బాధ్యత అధికారులదేనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో చేపడుతున్న నిర్మాణ పనులు కొద్ది కాలంలోనే దెబ్బతింటుండటంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ర్యాకల్ దేవ్పల్లిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5 లక్షలతో మరమ్మతులు చేసిన అంగన్వాడి భవనాలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని పలుమార్లు అధికారులకు






సూచించినప్పటికీ పనితీరులో మార్పు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాకల్ దేవ్పల్లిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు పనుల్లో సిమెంట్ నాణ్యత లోపించడంతో మూడు నెలలకే రోడ్డు దెబ్బతిన్నదని పేర్కొన్నారు. ఈ విషయంలో సంబంధిత పీఆర్ ఏఈపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా బిల్లులు ఎలా ఆమోదించారంటూ ప్రశ్నించారు. ఎవరి ఒత్తిడికైనా, బెదిరింపులకైనా లొంగకుండా కమిషన్ల కోసం నాణ్యతను త్యాగం చేయకూడదని హెచ్చరించారు. పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.గ్రామాల్లో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత ఉండాలని, నాణ్యత లోపిస్తే గ్రామ ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. కేజీవీల్ ట్రాక్టర్ల రాకపోకల వల్ల బీటీ రోడ్లు శిథిలమవుతున్నాయని పేర్కొంటూ, రోడ్ల పరిరక్షణకు పోలీసులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు, నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి-సంపత్ గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు అదనపు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు కవ్వంపల్లి బాపయ్య, ప్రవీణ్, వెంకటరెడ్డి, కొమురయ్య, సిద్ది తిరుపతి, రంగులత-శ్రీనివాస్, ఉపసర్పంచ్లు శివకృష్ణ, నరేష్ కుమార్, పి ఆర్ ఏ ఈ రవీంద్రనాథ్,సీడీపీవో కవిత, సుల్తాన్ పూర్ మాజీ సర్పంచ్ అరసనపల్లి వెంకటేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి,నాయకులు దుగ్యాల సంతోష్ రావు, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రామగుండమే లక్ష్యం

**-చెత్త డబ్బాల కొనుగోలు పై తొలి సంతకం**
**-శాస్త్రోక్తంగా తన అధికారిక ఛాంబర్ లోకి అడుగుపెట్టిన మేయర్ మహంకాళి స్వామి**

**సూర్య-గోదావరిఖని**

"స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దడమే నా ప్రధాన లక్ష్యం" అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. మేయర్ గా ఎన్నికైన అనంతరం తొలిసారిగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్లో గురువారం శాస్త్రోక్తంగా అడుగు పెట్టారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన తన అనంతరం అధికారిక ఛాంబర్ లో ని పీఠంపై ఆశీనులై అధికారిక కార్యక్రమాలను ప్రారంభించారు. వెంటనే ఇంటింటికీ ఉచితంగా పంపిణీ చేయడానికి రూ.10 లక్షల అంచనా వ్యయంతో చెత్త డబ్బాలు కొనుగోలు చేసే ఫైల్పై తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నగరంలోని సానిటేషన్ వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి సమగ్ర ప్రక్షాళన చేపడతామని తెలిపారు. రామగుండంలో నివసిస్తున్న కొంతమంది తమ స్వస్థలాల్లోనే జనాభా వివరాలు నమోదు చేసుకుంటుండటంతో నగరానికి లభించాల్సిన నిధులు తగ్గుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఇక్కడే జనగణనలో నమోదు చేయించుకోవాలని కోరారు. 1931 తర్వాత తొలిసారిగా కుల గణన కూడా జరుగుతున్న నేపథ్యంలో లెక్కలు సమగ్రంగా నమోదు అయ్యేలా పర్యవేక్షిస్తామని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాబోయే 20 సంవత్సరాలకు ఉపయోగపడేలా సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని తెలిపారు. ఏప్రిల్ 1, 2026 నుండి 16వ ఆర్థిక సంఘం అమల్లోకి వస్తున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థకు అధిక నిధులు వచ్చేలా అధ్యయనం చేసి ప్రభుత్వానికి తగిన నివేదికలు పంపిస్తామని చెప్పారు. సమగ్ర నగరాభివృద్ధి కోసం డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేసి ఎమ్మెల్యే



రాజ్ ఠాకూర్, మంత్రులు, ముఖ్యమంత్రి సహకారంతో నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నాయకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కమిషనర్ జె.అరుణశ్రీ, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మేయర్కు అభినందనలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన ప్రజలకు మేయర్ మహంకాళి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# కార్పొరేటర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం నగర మేయర్ ఎన్నిక సందర్భంలో గైర్హాజరు అయిన 11 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు గురువారం మేయర్ మహంకాళి స్వామి ఛాంబర్లో కార్పొరేటర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మహంకాళి స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెటుకోవడం ప్రతి కార్పొరేటర్ బాధ్యత అని గుర్తు చేశారు. డివిజన్ ల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నగర అభివృద్ధికి అవసరమైన



నిధులను శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమకూరుస్తున్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని చెప్పారు. సుమారు రూ.800 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. ముందుగా కార్పొరేటర్లుగా ఆకారపు రేఖ (51వ డివిజన్), కర్క పద్మజ (55వ డివిజన్), తాళ్ల చిన్న రాజయ్య (20వ డివిజన్), దారంగుల కుమార్ (28వ డివిజన్), నిమ్మరాజుల రజిని (29వ డివిజన్), బదావత్ నర్సమ్మ (26వ డివిజన్), బుర్ర శశికళ (15వ డివిజన్), మేకల శారద (60వ డివిజన్), మేకల సమ్మయ్య (58వ డివిజన్), రమ మందల (16వ డివిజన్), శ్యామణి ఆవుల (6వ డివిజన్) ప్రమాణ స్వీకారం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేటర్ కు రత్నాపూర్ లో ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం కరీంనగర్ కార్పొరేటర్ తాటి ప్రభావతి-మనోహర్ ని ఘనంగా సన్మానించారు. రత్నాపూర్ స్వస్థలం కు చెందిన ప్రభావతి రెండోసారి కరీంనగర్-56వ డివిజన్ నుంచి గెలుపొందింది. రత్నాపూర్ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రభావతికి ఘన సన్మానం చేశారు. శాలువాలు కప్పి,పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, స్థానిక నాయకులు కొండు అంజన్న,కొండు లక్ష్మణ్,కొప్పుల రవీందర్ రావు,కొండు.లక్ష్మి, పల్లె అమర, బొంగరాల రవి, సందెవేన కుమార్,బోగే సతీష్,ఖండే కిష్టయ్య, బర్ల వెంకన్న, ఇజ్జగిరి సంపత్,గుండా రాదయ్య,పానుగంటి ప్రశాంత్,వెంకటేష్, పబ్బ సది, సింగారపు నగేష్,దాసరి మల్లన్న,గూడెపు లక్ష్మారెడ్డి, గుమ్మనూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ద్రోహి

**- బీజేపీ జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య**

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన 420 హామీలు, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి రైతులను నిలువునా వంచిస్తోందని బిజెపి జిల్లా కార్యదర్శి బిరుదుల గట్టయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ముత్తారంలో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఎకరాకు రూ. 15,000 పెట్టుబడి సాయం అందిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్, అధికార పీఠం ఎక్కాక కేవలం రెండు సార్లు మాత్రమే రూ. 12,000 ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. 27 మాసాలు గడుస్తున్నా రైతు భరోసా నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ అన్నదాతలను గోస పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండి వైఖరి వీడి, తక్షణమే రైతులకు బాసటగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మూగ మహేష్, ప్రధాన కార్యదర్శి ఐద రమేష్ తదితరులున్నారు.

## పోస్టాఫీసు పథకాల పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో పోస్టాఫీసు పథకాల పై పోస్ట్ మాస్టర్ వనం రవీందర్ రావు అవగాహన కల్పించారు. పోస్టల్ డిపార్ట్మెంట్ స్కీమ్ ల గురించి వివరించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది కి కూడా ఇన్సూరెన్స్ పాలసీలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం రాంచందర్ రావు, ఉప సర్పంచ్ అడ్డూరి శ్రీకాంత్, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీ సతీష్, ఏబిపిఎం ఎస్ కె. జహూర్, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ని ప్రాథమిక హాస్పిటల్ లో శుక్రవారం ఉచితంగా ఎక్స్-రే తీయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంథని చంటి ఒక ప్రకటనలో తెలిపారు. ఊపిరితిత్తులకు, బీపీ, షుగర్ దగ్గు గల బాధితులు అందరూ తమ ఆధార్ కార్డు, మీ ఫోన్ నెంబర్ ని తీసుకొని రావాలని సూచించారు. ఈ అవకాశం ఒక్కరోజు మాత్రమే ఉంటుందని తెలిపారు.

# శివాలయంలో వైభవంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్టపన.

## - విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా లక్ష రూపాయలు అందజేసిన యువకులు.

**సూర్య చిగురుమామిడి**

మండలంలోని సుందరగిరి గ్రామంలోని శివాలయంలో నవగ్రహ,సూర్య నాగేంద్ర,జంటనాగు,పార్వతి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.అర్చకులు ధనగూరి మఠం విజయ్ కుమార్ స్వామి,మణికంఠ స్వామి అర్చకులు శివాలయంలో ఉదయం నుండే ప్రత్యేక పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ బాకం ఆంజనేయులు ఆధ్వర్యంలో దీపారాధన,గంగ సేకరణ,యాగశాల ప్రవేశం, గణపతి పూజ,రక్షాబంధనం, పుణ్య వాహనం, మండపారాధన,కలశ స్థాపన తదితర కార్యక్రమాలను భక్తుల సమక్షంలో కన్నుల పండువగా నిర్వహించారు.శివుడు గ్రహాధిపతి కాబట్టి శివాలయంలో నవగ్రహాలను ప్రతిష్టించడం వల్ల గ్రహ దోషాలు,దుష్ప్రభావాలు తొలగిపోతాయని భక్తులు ప్రగాడ నమ్మకం.ప్రతిష్టాపన సమయంలో



వేద పండితుల చేత ప్రత్యేక హోమాలు,పూజలను అర్చకులు నిర్వహించారు.నవగ్రహాల విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా సుందరగిరి గ్రామానికి చెందిన జంగ మధు,నల్లగొని సురేష్ గౌడ్,జంగ భూపాల్ రెడ్డి,గందే రమేష్,పత్తెం వెంకన్నల కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులకు ఉమ్మడిగా కలిసి లక్ష రూపాయలను అందజేశారు.నవ గ్రహాలను గంగు కుమార్ అందజేయగా,జోడా నాగుల విగ్రహాన్ని బాకం వీరేషం అందజేశారు.పార్వతి దేవి,సూర్య భగవన్ విగ్రహాలను గైని శ్రీకాంత్ అందజేయగా వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ లు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అభివృద్ధికి కృషి చేసిన భక్తులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.భక్తులకు బాకం శారద వీరేశం,గంగు మౌనిక కుమార్ లు మహాఅన్న ప్రసాదాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి,శివాలయం ఆలయ కమిటీ చైర్మన్ బాకం ఆంజనేయులు,బాకం సంతోష్,బాకం పెద్ద అంజయ్య,బాకం కనకయ్య,బాకం చిన్న అంజయ్య,బాకం సంపత్,బాకం మహేందర్,బాకం వీరేశం,బాకం చెంద్రమొగిలి,బెడిగం భద్రయ్య,జంగా మధు,పత్రి రాజు,కేంశేటి శంకరయ్య,బొజ్జ వీరేశం,చీరాల మాణిదిప్,బొజ్జ రాజయ్య,మేడిపల్లి ముకేశ్,కేంశెట్టి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కబ్జా గుర్రైన కుమ్మరి కుంట

### - కాల్వను అడ్డంగా చదును చేస్తూ ఆక్రమణ

### -- సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని గ్రామస్తుల డిమాండ్

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు 416, 417లో ఉన్న కుమ్మరి కుంట భూమి గత పది సంవత్సరాలుగా కబ్జాలకు గురవుతూ వస్తోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి కుమ్మరి కుంటకు నీరు చేరే కాల్వను అడ్డంగా చదును చేస్తూ కొంతమంది రైతులు భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కాల్వ మార్గాన్ని మారుస్తూ, కుంట పరిధిలోని ప్రభుత్వ భూమిని వ్యక్తిగత సాగుభూమిగా మార్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. దీంతో కుంటలోకి వచ్చే నీటి ప్రవాహం తగ్గిపోతోందని, భవిష్యత్తులో కుంట పూర్తిగా మాయమయ్యే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు.గ్రామ అభివృద్ధికి, భూగర్భ జలాల నిల్వకు కీలకమైన కుమ్మరి కుంటను రక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. కబ్జాకు గురైన భూమిని ప్రభుత్వ అధికారులతో తక్షణమే సర్వే చేయించి, కుమ్మరి కుంట చుట్టూ హద్దులు ఖరారు చేసి బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టి పరారి

### - వృద్ధుడికి తీవ్ర గాయాలు

**సూర్య మల్లాపూర్**

మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిని అతి వేగంతో ద్విచక్ర వాహనంతో ఢీ కొట్టి ఆగకుండా తప్పించుకుని వెళ్లిన ఘటన గురువారం చోటుచేసుకుంది. తీవ్రమైన గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మద్యాహ్నం సిరిపూర్ గ్రామానికి చెందిన సొంశెట్టి రాజన్నను ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టి



పరారి కాగా రాఘవపేట్ గ్రామంలో వాహనదారుడిని ఆపేందుకి యత్నించారు. కాగా ఢీ కొట్టిన వాహనదారుడు ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ ఏఈ గా తెలిసింది. బాధితుడికి తీవ్ర గాయలైనప్పటికి సంఘటన స్థలంలో అధికారి ఆగిపోవడం సర్వత్రా విమర్శలకు దారితీసింది.

## సర్పంచులను అవమానించిన అధికారులను సస్పెండ్ చేయాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ కాలేజీలో జరుగుతున్న సర్పంచుల అవగాహన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను అవమానించిన



అధికారులపై చర్యలు తీసుకోవాలని టిపిసిసి ఎస్సీ డిపార్ట్ మెంట్ అట్రాసిటీ స్టేట్ ఇంచార్జ్ తిప్పారపు సంపత్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... గత రెండు రోజులుగా సైదాపూర్, వీణవంక మండలాల 53 మంది నూతన సర్పంచులకు నిర్వహిస్తున్న జనరల్ ఓరియంటేషన్ శిక్షణలో అధికారులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను కించపరిచేలా ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా సర్పంచులను అవమానపరిచే విధంగా ఒక స్కూలు పిల్లలుగా నిలుచోబెట్టిన డిపిఓ జగదీశ్వర్, డిఎల్పిఓ శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి సైదాపూర్, ఎంపీడీవో రాజేశ్వర రావు ఇల్లంతకుంట, ఎంపీఓ సురేందర్ వీణవంక, గ్రామ సెక్రటరి రేవంత్ రెడ్డి, స్వచ్ఛ భారత్ రమేష్ లు కుర్చీ లపై కూర్చొని సర్పంచులను నిలబెట్టడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. నూతన సర్పంచులను నిలబెట్టి ఫోటోలు దిగడం వారిని అవమానించడమేనని అన్నారు. ప్రజాప్రతినిధులను అవమానపరిచిన సదరు అధికారుల పై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడీ రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ చిట్యాల రేవంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేణికుంట్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నాగపెల్లి లక్ష్మీ నరసింహుడి కళ్యాణ మహోత్సవం

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావు పేట సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనాగపెల్లి లక్ష్మీ నర్సింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటినుంచి మార్చి 4వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి.శుక్రవారం ఉదయం 6గంటల నుంచి జగన్నాథ పీఠ మంగళాశాసనములతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.సాయంత్రం 6:35



గంటలకు వసంతోత్సవం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణమహోత్సము అంగరంగ వైభవంగా కనుల పండువగా నిర్వహిస్తారు.ఐదు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి.జాతర ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, వారి సౌకర్యార్థం తాగునీరు, వాహన పార్కింగ్ స్థలం,టాయిలెట్లు,విద్యుత్ లైట్స్ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సైనాల అజయ్ పేర్కొన్నారు. స్వామివారి కళ్యాణం, రథోత్సవం, ఉద్వాసన పూజ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు విష్ణ వర్ధనా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ కార్యక్రమం నిర్వహణ

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండల పరిధిలో గురువారం కేశవపట్నం గ్రామంలో స్కూల్ సాయిల్ హెల్త్ కార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ విధానం పై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, సరైన పద్ధతిలో మట్టి సేకరణ ద్వారా పంట దిగుబడులు పెంపొందించుకోవచ్చని అధికారులు వివరించారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం సమర్థవంతంగా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఉప సర్పంచ్ ఆకుబత్తిని విజయ్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేష్ మాట్లాడుతూ భూసార పరిరక్షణ అవసరాన్ని వివరించి, భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారులు మమత, అనూష మట్టి నమూనా సేకరణ విధానాన్ని ప్రదర్శన ద్వారా వివరించారు. ఎఈఓ స్రవంతి కార్యక్రమ నిర్వహణలో సహకరించారు. గ్రామ రైతులు కూడా హాజరై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని అధికారులు తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు.

## ప్రాణాలు తీసిన బెట్టింగ్ యాప్ వ్యసనం

### - ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బెట్టింగ్ యాప్‌ల వ్యసనం ఒక నిండు ప్రాణాన్ని భలి తీసుకుంది. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ కు చెందిన గీత కార్మికుడు గర్వందుల మహేష్ గౌడ్ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా డబ్బు పోగొట్టుకుని మనస్థాపానికి గురై గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రోజూ కష్టపడి సంపాదించిన డబ్బు మొదట చిన్న మొత్తాలుగా బెట్టింగ్‌లో పెట్టడం ప్రారంభించాడు.అలవాటు వ్యసనంగా మారింది ఆశలు పెరిగాయి చివరికి సుమారు 25 లక్షల రూపాయల నష్టం వచ్చినట్లు సమాచారం. అప్పుల ఒత్తిడి కుటుంబ బాధ్యతలు తట్టుకోలేని పరిస్థితిలో తీసుకున్న ఈ నిర్ణయం ఒక కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచేసింది.

## పట్టణ సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలి.

### - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ పారిశుధ్యం, పచ్చదనం, టౌన్ ప్లానింగ్ ,పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్ అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శుభా కాంక్షలు తెలిపారు.మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. త్వరిత గతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధాన సమస్యలు,బడ్జెట్ కేటాయింపుల పై చర్చించాలనీ సూచించారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,సీనియర్ నాయకులు గట్టు సతీష్,కౌన్సిలర్ లు అధికారులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ నెరవేర్చిన కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 32 వార్డులో ఓ నిరుపేద వివాహానికి ఆ వార్డు కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం తన వంతుగా 10,016 రూపాయలు ఆర్థిక



సహాయాన్ని నూతన వధువు కు అందించారు.సిరిసిల్ల బల్దియా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 32 వ వార్డు కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం అవార్డులో నిరుపేదల యువతుల వివాహాలకు తన వంతుగా 10,016 ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు గురువారం రోజున బీబీనగర్ కు చెందిన నక్క పోశెట్టి-దేవలక్ష్మిల కూతురు పావని వివాహం గురువారం జరగగా వారి వివాహానికి హాజరై తనవంతు సహాయాన్ని వార్డు కౌన్సిలర్ కూరపాటి శ్రీశైలం అందించారు.

# కొద్దిపాటి జాగ్రత్తలతో... రోడ్డు ప్రమాదాల తగ్గుదల

## - సిపి గౌస్ ఆలం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా గాయపడుతున్నది యువతే అని, కొద్దిపాటి జాగ్రత్తలతో ప్రమాదాలు తగ్గుదల అవుతాయని జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసుల సౌజన్యంతో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు మన అందరి ఆస్తి అని అన్నారు. రోడ్డు మీద పలు రకాల వాహనాలతో పాటు పాదచారులు కూడా నడుస్తారని అన్నారు. వాహనాలను నడుపు వారు పాదచారులను గుర్తించి వారు సురక్షితముగా రోడ్డు దాటేందుకు సహకరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో




గాయపడినప్పుడు కాళ్లు, చేతులకు దెబ్బలు తాకినచో వాటిని సులభముగా నయం చేయవచ్చన్నారు. కానీ తల భాగమునకు దెబ్బ తాకినచో ప్రాణాపాయ స్థితికి వస్తారన్నారు. హెల్మెట్ ధరించుట వలన తలను రక్షించుకోవచ్చని అన్నారు. కారు, జీపులను నడిపేవారు సీటు బెల్టులను తప్పనిసరిగా ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురయ్యే వారిలో స్త్రీల కంటే పురుషులే ఎక్కువ అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ... విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహనను కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కాగా మున్సిపల్ ఎన్నికల్లో వాలంటీర్లుగా పని చేసిన ఎన్.సి.సి క్యాడెట్లకు సిపి ప్రశంస పత్రాలను అందజేశారు. సైదాపూర్, శంకరపట్నం మండలాలకు చెందిన పలువురికి లర్నింగ్ లైసెన్సులను అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు, సిఐలు టి. కరుణాకర్, పులి వెంకటే్, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు స్వాతి, శేఖర్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం చేశారు ఇరువైపులా రక్షణ కవచాలు మరిచారు

## - భయాందోళనలో వాహనదారులు,పట్టించుకోని అధికారులు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి పాతగూడూరు మధ్యలో ఉన్న వంతెన చివరి అంచు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజారాంపల్లి నుండి గోదావరిఖని,పెద్దపెల్లి ప్రాంతాలకు పగలు,రాత్రి వివిధ సమయాల్లో వందలాది వాహనాలు వెళ్తుంటాయి. అయితే వంతెన చివరి అంచు దాటినంక ఇరువైపులా లోయ లాగా ఉండడంతో వాహనాదారులు తీవ్ర భయాందోళన కు గురవుతున్నారు, వంతెన నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా రక్షణ దిమ్మెలు ఏర్పా టుచేయాలన్న ఆలోచన కూడా





ఆర్ అండ్బీ అధికారులకు రాకపోవడం, పలువురు వాహనదారులు ప్రశ్నించడం విమర్శలకు దారి తీస్తుంది,రాత్రి సమయాల్లో ఏ మాత్రం ఏమర పాటు వహించినా వాగులో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహన దారులు పేర్కొంటున్నారు. నిత్యం ఈ వంతెనపై అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్తూ ఉంటారు కానీ ఇరువైపులా రక్షణ దిమ్మెలు వేయాలన్న ఆలోచన చేయక పోవడం దారుణమని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వంతెనపై రక్షణ దిమ్మెలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - వేములవాడ--కోరుట్ల 100 ఫీట్ల ఫోర్ లైన్ రోడ్డు... రాష్ట్ర ప్రభుత్వ నిధులే

## - రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి 01**

పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..చందుర్తి మండలం లింగం పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేములవాడ--కోరుట్ల 100 ఫీట్ల ఫోర్ లైన్ రోడ్డు... రాష్ట్ర ప్రభుత్వ నిధులే వేములవాడ నుంచి కోరుట్ల (ఎఖీన్‌పూర్) వరకు నిర్మించబడనున్న 100 ఫీట్ల నాలుగు వరుసల రహదారి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల తోనే మంజూరైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ రహదారి మంజూరును కేంద్ర ప్రభుత్వ నిధులుగా చూపిస్తూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారం పూర్తిగా దుష్ప్ర చారమని ఆయన పేర్కొన్నారు. ఈ రోడ్డు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆర్‌డబి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రాష్ట్ర స్థాయిలోనే అమలవుతోందని తెలిపారు.సుమారు 160 పై చిలుకు కోట్లతోఈ రహదారి చందుర్తి, రుద్రంగి, కథలాపూర్, సిరికొండ మార్గంగా ఎఖీన్‌పూర్ వరకు విస్తరించనుందనీ ,రాష్ట్ర ప్రభుత్వం హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ద్వారా బ్యాంకుల నుంచి రుణం సమీకరించి ఈ పనులను చేపడుతోందని తెలిపారు. ఇదే విధంగా మోతురావుపేట నుంచి చందుర్తి వరకు రూ.15



కోట్లతో రహదారి పనులు కూడా చేపట్టినట్లు వెల్లడించారు.గతంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కలిసిన పాత వీడియోలను చూపిస్తూ ఈ రహదారి తామే తీసుకువచ్చినట్లు చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని విమర్శించారు.కేంద్రం నుంచి నాలుగు వరుసల రహదారి తీసుకువస్తే మాకు అభ్యంతరం లేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో మంజూరు చేసిన పనులను కేంద్రం పేరుతో ప్రచారం చేయడం సరికాదు అని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాధా, ఎంపీవో ప్రదీప్ కుమార్, అధికారులు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లాలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది.జనరల్ కోర్సులకు సంబంధించి 5832, ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 801 హాజరు కాగా 133 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా 98.3% విద్యార్థులు పరీక్షలు రాశారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కోరుట్ల ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్రాల్లో కల్పించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని , విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనైనా కూడా టెలి మానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చనీ జిల్లా పరీక్షల కన్వీనర్ బి. నారాయణ తెలిపారు.

## అదుపు తప్పి బైక్, చెట్టును ఢీకొన్న లారీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు సమీపంలో వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి పై గురువారం అదుపు తప్పిన లారీ బైకును, చెట్టును ఢీకొంది.



ప్రకాశం జిల్లా కందుకూరు నుండి బల్లార్ష కు లారీలో కర్ర లోడ్ తో లారీ హుజురాబాద్ వద్ద డ్రైవర్ కు ఫిట్స్ రావడంతో అదుపు తప్పింది. దీంతో ఎదురుగా ఉన్న చెట్టుకు, బైక్ ను ఢీకొని ఫర్నిచర్ షాపు ముందు ఉన్న ఫర్నిచర్ పై నుండి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కాగా వెంటనే అతడిని 108 వాహనంలో ప్రభుత్వ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేసీ కెనాల్ లో మృతదేహం ఆచూకీ లభ్యం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని కాకతీయ కెనాల్ నీటిలో కొట్టుకుపోతున్న మృతదేహం ఆచూకీ లభ్యమైనది. గురువారం కాకతీయ కెనాల్ లో హుజురాబాద్ పట్టణ శివారులో మృతదేహం నీటిలో కొట్టుకుపోతుండగా గమనించిన స్థానికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో, నీటి ప్రవాహాన్ని అధికారులు తగ్గించారు. దీంతో నీటిలో కొట్టుకుపోతున్న మృతదేహం హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి శివారులో ఆగింది. కాగా మృతుడు హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లకొండ గణేష్ గా పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## చరిత్ర సృష్టించిన కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్

## బదిలీపై కరీంనగర్‌లో భావోద్వేగ స్పందన

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా గత రెండు సంవత్సరాలుగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన పమేలా సత్పతి, ఐఏఎస్ గారి బదిలీ జిల్లా ఉద్యోగులు, అధికారులు, ప్రజలను తీవ్రంగా కలచివేసిందని టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, అనాధలకు ఆదరణగా మారి, ఆభాగ్యులకు అన్నీతానై వివాహాలు జరిపించిన ఆమె మానవతా సేవలు చిరస్మరణీయాలని పేర్కొన్నారు. మాట వినికిడి లోపం గలవారు, అంగవైకల్యం ఉన్నవారికి మనోధైర్యం నింపుతూ, వారికి ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించిన కలెక్టర్‌గా ఆమె ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.“ఆరోగ్య మహిళ” కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రతి శుక్రవారం ప్రజాసదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలను స్వయంగా విని పరిష్కరించడం ఆమె పరిపాలనలో ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ప్రభుత్వ దవాఖానాలో స్వయంగా వైద్యం చేయించుకుని శస్త్రచికిత్స చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించిన గొప్ప నాయకురాలని కొనియాడారు.ఉద్యోగులు, అధికారులు, ప్రజలను సమన్వయపరుస్తూ అందరికీ అమ్మలా అనురాగం పంచిన పరిపాలన అందించారని, ఆమెను ఉద్యోగులు గుండెల్లో పెట్టుకుని పూజించేంత గౌరవాన్ని సంపాదించుకున్నారని దారం శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు. “జిల్లా కలెక్టర్లు వస్తారు, పోతారు... కానీ కొందరు మాత్రమే చరిత్ర సృష్టించి చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి చరిత్రకారుల్లో ఒకరు మా గౌరవ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఐఏఎస్ గారు” అని ఆయన అన్నారు. ఇంకొంత కాలం ఆమె సేవలు కరీంనగర్ జిల్లాకు లభించి ఉంటే జిల్లా రూపురేఖలే మారిపోయేవని ఉద్యోగులందరి ఆకాంక్ష అని తెలిపారు.



# నల్లగొండ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి.గురువారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆలయాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్ర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నల్లగొండ నరసింహస్వామి జాతరకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా



భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తాగునీరు, క్యూలైన్లు, పారిశుధ్యం మరియు రవాణా వంటి వసతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, భక్తుల రద్దీకి అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బందారుపల్లి లక్ష్మణ్, కార్యనిర్వాహణాధికారి నాగుల అనిల్ కుమార్, ధర్మకర్తలు గాజుల అంజయ్య, బుత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మీరాజం చారి, జినుక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బందారి రమేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ తోపాటు పలువురు ధర్మకర్తలు పాల్గొన్నారు.

# సిఎంఓ అధికారిగా నటిస్తూ ప్రభుత్వ అధికారులను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్.

**- బెట్టింగులు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బుల కోసం మోసాలు..**

**- నిందుతునిపై పలు జిల్లాలో 10 కి పైగా కేసులు నమోదు...**

**- సిఐ ఎస్ఐ బోయినపల్లి పోలీసులను అభినందించిన.. ఏఎస్పీ రిత్విక్ సాయి..**

**సూర్య, బోయినపల్లి.**

వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి.. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం కుంట్లూర్ ప్రాంతానికి చెందిన రాయబండి సూర్య ప్రకాష్ అనే వ్యక్తి రామోజీ ఫిలిమ్ సిటీ సమీపంలోని ప్రైవేట్ సంస్థల్లో ఆఫీస్ బాయ్‌గా పనిచేసేవాడు.సూర్య ప్రకాష్ మలక్‌పేట్ ప్రాంతంలో గుర్రపు పందేలపై బెట్టింగ్ ఆడే అలవాటు ఉండటంతో అఫిస్ బాయ్ గా చేసే వస్తే డబ్బులు సరిపడక ఎలాగైనా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడలనుకున్నాడు.ఈ క్రమంలో హయత్‌నగర్ పరిధిలో మూడు మోటార్ సైకిళ్లను దొంగిలించగా, పోలీసులు అతడిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. సూర్యప్రకాష్ జైలు నుండి వచ్చిన అనంతరం సీఎంఓ కార్యాలయంలో పని చేస్తా అంటూ ప్రభుత్వ అధికారులకు ఫోన్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడటం ప్రారంభించాడు. ఈక్రమంలో తెల్సిన వార్తాపత్రికల ద్వారా ప్రభుత్వ అధికారుల ఫోన్



నంబర్లు సేకరించి వారికి కాల్ చేస్తూ నేను సిఎంఓ కార్యాలయం నుండి మాట్లాడుతున్న అంటూ అందరూ అధికారులు డబ్బులు చెల్లిస్తున్నారు మీరు కూడా కట్టాలి అంటూ భయపెట్టి, తన ఫోన్‌పే కు డబ్బు పంపాలని, లేనిపక్షంలో అధికారిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించేవాడు. ఈ విధంగా కొంతమంది ప్రభుత్వ అధికారుల నుండి డబ్బు సేకరించి,ఆ మొత్తాన్ని గుర్రపు పందేల బెట్టింగ్‌లో ఖర్చు చేశాడు. పై సమస్యలపై సూర్యప్రకాష్ పై హైదరాబాద్ లోని సి సి ఎస్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,హైదరాబాద్ లోని సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు,సిద్దిపేట పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు,జగిత్యాల లో ఒక కేసులో అరెస్ట్ కాబడి, జైలు కి వెళ్లడం జరిగింది.సూర్యప్రకాష్ తేదీ 23.02.2026 సాయంత్రం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మిడ్ మానేరు ప్రాజెక్టు డీఈఈ అయిన రఘుపతి కి కాల్ చేసి తాను సిఎంఓ కార్యాలయం నుండి మాట్లాడుతున్నానని డబ్బు డిమాండ్ చేశాడు. అయితే సంబంధిత అధికారి ఎలాంటి డబ్బు చెల్లించకపోగా బోయినపల్లి పోలీస్ వారిని సంప్రదించగా సూర్యప్రకాష్ పై బోయినపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా రఘుపతి నుండి నేరుగా డబ్బులు తీసుకోవడానికి కొదురుపాకకు వస్తుండగా సాంకేతికత ఆధారంగా బోయినపల్లి పోలీస్ వారు నిందుతున్ని గురువారం కోదురుపాక వద్ద అరెస్ట్ చేసి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం రిమాండ్ కి తరలించడం జరిగింది.నిందుతున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వేములవాడ రరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, కానిస్టేబుల్ కోటి, అచ్యుత్,వెంకటేష్, తేజ లను ఏఎస్పీ అభినందించారు..

# ఆకట్టుకున్న టెట్రా సైన్స్ ఫేయిర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని టెట్రా హైడ్రాన్ పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ అందరిని ఆకట్టుకుంది. ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తు గా "సైన్స్ ఫెయిర్" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి ప్రారంభించి పిల్లలతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. సైన్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, సైన్స్ తో మన జీవితాలు మారుతాయని అన్నారు. కాగా "పర్యావరణ – పరిరక్షణ ", కాలుష్యం, వ్యవసాయం, విపత్తులు, గ్రీన్ ఎనర్జీ, వేస్ట్ మేనేజ్ మెంట్, ఆరోగ్యం, పరిశుభ్రత, సైన్స్, టెక్నాలజీ, అభాకస్, గణిత ఉపకరణాలు తదితర అంశాల పై పిల్లలు తయారు చేసిన అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టెట్రా డైరెక్టర్ ముచ్చ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేసినట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కోరెం సంజీవ రెడ్డి, కేతిరి సంపత్ రెడ్డి, తిప్పర్తి రమణా రెడ్డి, సుంకిశాల సంతోష్ రావు, మాడ రాజిరెడ్డి, పాఠశాల అడ్వయిజర్ కడవెరుగు సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ ఇంజమూరి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తండ్రి అనంత లోకాలకు కూతురు, కొడుకు పరీక్షకు

**సూర్య, సుల్తానాబాద్**



తండ్రి అనారోగ్యం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా తన తండ్రి మరణించిన గాని చదువు మీద ఆసక్తితో బాధను, దుఃఖాన్ని మిగ దిగుకొని గుండె ధైర్యాన్ని పెంచుకొని కూతురు, కొడుకు ఇంటర్ పరీక్షలకు హాజరై పరీక్ష ముగిసిన తరువాత తండ్రి అంత్యక్రియలను కొడుకు పూర్తి చేశాడు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బండమీద లక్ష్మణ్ కు కొడుకు అభి, కూతురు అశ్విత కలరు. లక్ష్మణ్ కూలి పని చేసుకుని కుటుంబాన్ని పోషణ చేసేవాడు. అనారోగ్యం ఏర్పడి లక్ష్మణ్ కు క్యాన్సర్ వ్యాధి సోకి ముదిరి గురువారం మృతి చెందాడు. కొడుకు అభి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్ కరీంనగర్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, కూతురు అశ్విత కరీంనగర్ లోని గర్ల్స్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇద్దరూ కూతురు, కొడుకు తండ్రి మరణించిన బాధను దిగ మింగుకొని పరీక్షలు రాసి వచ్చాక కొడుకు అభి తండ్రి అంత్యక్రియలను హిందూ సాంప్రదాయ ప్రకారం పూర్తి చేశాడు. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మణ్ మృతి చెందడంతో గ్రామంలో విషాయాలు అలుముకున్నాయి. కొడుకు అభి స్నేహితులు, కూతురు అశ్విత స్నేహితురాళ్ళు పరీక్ష అనంతరం అంతే క్రియలో పాల్గొన్నారు.

# కీలక ఖనిజ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యం

**- ప్రభుత్వ, ప్రైవేటు ఖనిజ పరిశ్రమలు కలిసి పనిచేస్తే కీలక ఖనిజ రంగంలో మనదే అగ్రస్థానం**

**- కీలక ఖనిజ రంగ అభివృద్ధికి తన వంతుగా సింగరేణి కృషి**

**- హైదరాబాద్ లో నీతి ఆయోగ్ కీలక ఖనిజ కమిటీ సమావేశంలో సభ్యుల అభిప్రాయాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

నేటి ఆధునిక ప్రపంచంలో కీలక ఖనిజాలకు అధిక ప్రాధాన్యత ఉందని, కీలక ఖనిజ రంగంలో భారత్ ను స్వయం సమృద్ధి దేశంగా రూపు దిద్దడానికి దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర నీతి ఆయోగ్ ఏర్పాటు చేసిన నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కమిటీ అభిప్రాయపడింది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కమిటీ చైర్మన్ డాక్టర్ డీకే. సింగ్ అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో భారతదేశంలో కీలక ఖనిజాల ఆవశ్యకత, లభ్యత, కీలక ఖనిజాల అన్వేషణ, అందుకు గల అవకాశాలు, వివిధ ప్రభుత్వ మైనింగ్ సంస్థలు తీసుకోవలసిన చొరవ, బాధ్యతలు తదితర అంశాల పైన లోతుగా చర్చించారు. కమిటీ మెంబర్ సెక్రటరీ, నీతి ఆయోగ్, డిప్యూటీ అడ్వైజర్ మినరల్స్ ఆర్. శరవణభవన్, సభ్యులుగా ఉన్న సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర నీతి ఆయోగ్ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఈ కమిటీలో సింగరేణి సంస్థ చైర్మన్ కూడా సభ్యులుగా ఉన్నారు. కనుక ఈసారి ఈ సమావేశాన్ని సింగరేణి ఆతిథ్యంలో నిర్వహించడం జరిగింది. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమావేశానికి స్వాగతం పలుకుతూ దేశంలో గల ప్రాథమిక మరియు ద్వితీయ కీలక ఖనిజ వనరులను కనుగొనడానికి ఏర్పాటు చేసిన ఈ కమిటీ దేశ కీలక ఖనిజ అవసరాలు తీర్చడంలో తమ వంతు కృషి చేస్తుందని దీనికి సింగరేణి సంస్థ తన సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ మట్టిలో, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై-యాష్, బాటమ్ యాష్ లలో దాగి ఉన్న క్రిటికల్ మినరల్స్ ను వెలికితీయడానికి తమ వంతు కృషి చేస్తామని, జాతీయ కీలక ఖనిజ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు, బ్యాటరీలతో నడిచే వాహనాలు, ఎలక్ట్రానిక్ రంగ విస్తరణలో, రక్షణ రంగంలో కీలక ఖనిజాల అవసరం ఎంతో ఉందని, దేశంలో కీలక ఖనిజాల వనరులు ఉన్నప్పటికీ, వాటి మైనింగ్ జరగడం లేదని కాబట్టి ప్రస్తుతం విదేశాల నుంచి కీలక ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నామని



కమిటీ అభిప్రాయపడింది. రానున్న కాలంలో కీలక ఖనిజాల వినియోగం మరింత పెరిగే అవకాశం ఉంది కనుక దేశంలో గల కీలక ఖనిజ వనరులను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవడానికి ప్రభుత్వ మైనింగ్ సంస్థలు, ప్రైవేటు మైనింగ్ సంస్థలు కలిసి నడవాలని సూచించింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో పాటు సింగరేణి సంస్థ నుంచి డైరెక్టర్(ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ )కొప్పుల వెంకటేశ్వర్లు, జీఎం(కో-ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం(ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాసరావు, ఐఎంఎంటీ, కోల్ ఇండియా, సీఎస్ఐఆర్-సీఈసీఆర్ఐ(కరైకుడి), గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, అదానీ, వేదాంత, లాయిడ్ మెటల్స్, హిందాల్కో, హిందుస్తాన్ జింక్, సన్ టెక్నాలజీస్ (చెన్నై) తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కావాల్సిన క్రీడా సౌకర్యాలు కల్పిస్తాం

## - సెమీఫైనల్ లో మంథని జేఎన్టీయూ... -ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల-మంథని లోని విద్యార్థులకు కావాల్సిన క్రీడా సౌకర్యాలు కల్పిస్తామని, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంథని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. కళాశాల ఆవరణలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో గురువారం బి జోన్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో కళాశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తుండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఐదున్నర సంవత్సరాల తరువాత యూనివర్శిటీలో స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటైందని, క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించడానికి ఉన్నతాధికారులు సంసిద్ధత తెలిపారన్నారు. క్రీడా సౌకర్యాలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. మొదటి రోజు జరిగిన మూడు మ్యాచ్ల మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లను ప్రిన్సిపాల్ అందజేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి చినాల సుమన్,




ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, జి. సునీల్ కుమార్, ఎంపైర్లు సత్య, రవికుమార్, నిఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**- సెమీఫైనల్ లో మంథని జేఎన్టీయూ...**

మొదటి రోజు జరిగిన లీగ్ మ్యాచ్ లో మంథని జట్టు ఆడిన రెండు మ్యాచ్ లోను నెగ్గి సెమీ ఫైనల్ కు అర్హత సాధించింది. ఉదయం జరిగిన మ్యాచ్ లో మంథని జట్టు మొదట బ్యాటింగ్ చేసి 133 పరుగులు చేసింది. వేణు-50, రమేష్ నాయక్-22 పరుగులు చేయగా వాగ్దేవి బౌలర్లు విజయ్, సిద్దార్థ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం వాగ్దేవి-119 పరుగులే చేసి 14 పరుగుల తేడాతో ఓడింది. అజయ్ రెడ్డి 51, బద్రు 21 పరుగులు చేయగా అరవింద్ 3, సురేష్ 4 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సురేష్ కు దక్కింది. రెండవ మొదట బ్యాటింగ్ చేసిన వాగ్దేవి జట్టు 128 పరుగులు చేసింది. శ్యాం 27 పరుగులు చేశారు. అనంతరం జయముఖి ఇంజనీరింగ్ కళాశాల 118 పరుగులే చేయడంతో 10 పరుగుల తేడాతో ఓడింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను బి.అభినయ్ కు దక్కింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో మంథని జట్టు జయముఖి జట్టుపై భారీ స్కోర్ తేడాతో గెలిచి సెమీ ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు 205 పరుగులు చేసింది. రమేష్ నాయక్ 64, అరవింద్ 43, సురేష్ 30, హర్ష 22 పరుగులు చేయగా భువనచంద్ర 2 వికెట్లు తీశారు. అనంతరం జయముఖి కేవలం 119 పరుగులు చేసింది. ఫైజాన్ 27, వసి 32 పరుగులు చేయగా గణేష్, హర్ష చెరో 3, అరవింద్, వేణు యాదవ్ చెరో రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ హర్ష దక్కించుకున్నారు.



## కరీంనగర్ మేయర్ కు...కమాన్ పూర్ బీజేపీ నేతల..."ఆత్మీయ సత్కారం"

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం జూలపల్లి లో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌కు విచ్చేసిన కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ ను పెద్దపల్లి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము ఆధ్వర్యంలో శాలువా కప్పి ఆత్మీయ సత్కారం (ఘనంగా సన్మానం) చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్ లో చాలామంది కార్యకర్తల కష్టం వల్ల బండి సంజయ్ తెగువ వల్ల నేను మేయర్ కావడం జరిగిందని, నాలాంటి సామాన్య కార్యకర్తకు ఇలాంటి పదవి ఒక బీజేపీలో మాత్రమే దక్కుతుం దన్నారు. అలాగే కమాన్ పూర్ లో చాలా మహిమ గల ఆది వరహాస్వామి ని త్వరలోనే దర్శించుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మట్ట శంకర్, కమాన్ పూర్ బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు జంగపల్లి అజయ్, మల్లరపు అరుణ్, కమాన్ పూర్ మండల బిజెపి ఉపాధ్యక్షులు బర్ల సదానందం, కొమ్ము శ్రీనివాస్, గొట్టే సంపత్, బర్ల రమేష్, బండ రాయలింగు, చొప్పరి రాజు, ఇరుగురాల రవి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలలో భవిత సెంటర్ విద్యార్థి ప్రతిభ

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాలు గల భవిత సెంటర్ విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచారని భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పెద్ది శ్రీనివాస్ డి పద్మ తెలిపారు. ఈ మేరకు హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలో భవిత సెంటర్ సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థి ఏ ఆదిత్య (8వ తరగతి) చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మెడల్ సాధించడం జరిగినదని భవిత సెంటర్ ఐ ఈ ఆర్ పి లు పి శ్రీనివాస్ డి పద్మ లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ఏ .ఆదిత్యకు మెడల్, సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ దివ్యాంగ విద్యార్థులకు క్రీడ లలో పాల్గొనే సామర్థ్యం ఉన్నదని అందుకే మా పాఠశాల విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పాల్గొనే విధంగా చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని మెడల్ సాధించిన ఏ ఆదిత్యాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మండల విద్యాధికారి పి మోహన్,ఫిజికల్ డైరెక్టర్ కే. కృష్ణ,భవిత ఐ ఈ ఆర్ పి లు పి. శ్రీనివాస్, డీ. పద్మ పాఠశాల ఉపాధ్యాయ బృందం, ,విద్యార్థులు అభినందించారు.

## బీసీ రుణాలు మంజూరు చేయాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు బీసీ సంఘం నాయకులు ,అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

బీసీలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి బీసీ లను అందుకోవాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బీసీ సంఘం నేత అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నేతలు పాల్గొన్నారు.

## గ్రామంలో చెత్త, చెదారం తొలగింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ప్రగతి స్కూల్ లైన్ లో డ్రైనేజీ కాలువలో పేరుకుపోయిన చెత్త, చెదారం, పిచ్చి మొక్కలను సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండ సంపత్, గోనె రాము, రేండ్ల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.







## బాధిత కుటుంబానికి గంగు ఉపేంద్ర శర్మ పరామర్శ

**సూర్య వెల్గటూర్**



వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ రామ భక్తఅంజనేయ ఆలయ అర్చకులు వకుళ భరణం నరసింహస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.సమాచారం తెలుసుకున్నఅర్చక, ఉద్యోగ, జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అధైర్యపడద్దని అర్చక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. అర్చక వెల్ఫేయిర్ బోర్డు ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజ నాలు త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,స్తంభపల్లి ఉపసర్పంచ్ యాగాండ్ల గంగయ్య, అర్చక వెల్ఫేయిర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయస్వామి, దుపదీపా నైవేద్య అర్చక సంఘం పెద్ధపల్లి జిల్లా ఉపాధ్యక్షులు బండవరం నరసింహమూర్తి,ధర్మారం మండల ఉపాధ్యక్షులు ఎర్రమ రాజు,రామకృష్ణ రాజు పాల్గోన్నారు.

## నామాపూర్ లో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

**సూర్య పెగడపల్లి**



మండలంలోని నామాపూర్ గ్రామంలో గురువారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి, గణపతి, నవనాగులు, ద్వార పాలకులు, బలి పీటాలు విగ్రహ ప్రతిష్టాపనలు ఆలయ అర్చకులు అనపురం మురళి ఆచార్యుల బృందం చే ఘనంగా ప్రతిష్టాపన, హోమము,మంత్రోచ్చారణలు అశేష ప్రజల నడుమ అంగరంగ వైభవోపేతంగా కార్యక్రమం నిర్వహించారు. బాశెట్టి.శివరాం జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు అన్నప్రసాద నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ ఆలయ కమిటీ చైర్మన్ గోపు.వీరారెడ్డి, మాజీ-సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాజీ ఉప-సర్పంచ్ సంతోష్, మాజీ ఎంపీటీసీ ఆనందం,గంగమల్లు, సత్తయ్య,వెంకటరమణ, అంజన్న,మనోహర్,సందీప్, చందు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను సన్మానించిన వైస్ చైర్ పర్సన్

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత , పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను ను తన ఛాంబర్ లో కలిసి ఘనంగా సన్మానించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ కోయి శ్రీ హర్ష సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా అంతటి పుష్పలత ను సన్మానించారు.

## గునుగు పూలు" పుస్తకావిష్కరణ.

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి "గునుగుపూలు" పుస్తకం ఆవిష్కరించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంటి గంగారం బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు, వాసరవేని పరుశరాములు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు, బాల సాహితివేత్త, గరిపల్లి అశోక్, గ్రామ సర్పంచ్, పిట్ల ఎల్లయ్య పంచాయతీ పాలకవర్గం ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల కవితలను ప్రశంసించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కవులంటే సమాజాన్ని మేల్కొల్పేవారని, సమాజంలోని కుళ్ళను కడిగే సబ్బు వంటిది ఈ కవిత్వమని పేర్కొన్నారు.కవులుగా వారి ఆలోచన అత్యున్నతంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో మంచి ఆలోచనతో ఉత్తమ కవులుగా మారి, సమాజాన్ని మార్చే కవితలు రాయాలని పేర్కొన్నారు. అనంతరం కవిత పుస్తక సంపాదకులు పాఠశాల తెలుగు భాషోపాధ్యాయులు, ముత్యాల నరేందర్,కాలువ రాజయ్య, పుస్తక సమీక్ష చేసిన పర్స రిషిక లను అతిథులు అభినందించి సన్మానించారు.అదేవిధంగా ఇట్టి కార్యక్రమానికి పుస్తక ముద్రణకు 1975-76 లో ఇదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాల్గొని, ఆర్థిక సహకారం అందించి, పుస్తకావిష్కరణకు తోడ్పడటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో అక్రమ దారి తొలగింపు

**- అధికారుల పరిశీలన**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంకు చెందిన ఆదర్శనగర్ ప్రాంతంలోని పట్టా భూమి సర్వే నంబర్ 1492 (విస్తీర్ణం ఎ.3-17 గుంటలు)లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా వేసిన దారిని తొలగించి, తీసిన కందకాలను పూరించేందుకు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి, కోరుట్ల తహశీల్దార్ కృష్ణ చైతన్య, మండల సర్వేయర్ కుమారస్వామి స్థలాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. దేవాలయానికి చెందిన భూమిలో ఎలాంటి అక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఈఓ ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.దేవాలయ భూములపై అక్రమ ఆక్రమణలకు యత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

# మోడల్ స్కూల్,కస్తూర్బా బాలికల విద్యాలయంలో సైన్స్ టాలెంట్ టెస్ట్.

## - గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలో గురువారం హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్, ఫిబ్రవరి 28జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, చిగురుమామిడి మండలం చిన్నమూల్కనూర్ లోని మోడల్ స్కూల్ నందు,మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి,ప్రతి విద్యాలయం నుండి మంచి ప్రతిభ కనబరిచిన మొదటి 5మంది విద్యార్థినులకు శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా ప్రిన్సిపాల్ హర్జిష్ కౌర్,ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ టెస్ట్ ల



వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం మెరుగవుతుందని,విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని,సమాజం గర్వించే స్థాయికి ఎదగాలని, మధురమ్మ ట్రస్ట్ వారు విద్యార్థులలో పోటీ తత్వం పెంచేందుకు టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని తెలిపారు.ఇంచార్జి స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం,టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు ఇవ్వడము,స్కూల్ టాపర్స్ ను మండల స్థాయిలో ప్రోత్సాహలు అందించడం ట్రస్టు చేస్తున్నటువంటి సేవలు అమూల్యమని తెలిపారు. అనంతరము ప్రతిభ కనబరిచినటువంటి మోడల్ స్కూల్ విద్యార్థులు వి.అనుశ్రీ, ఏ.అశ్వంత్ రెడ్డి, బి.సాత్విక్ రెడ్డి, ఎస్.నవీన్ రెడ్డి ఈ. స్నేహిత కస్తూర్బా బాలికల విద్యాలయం నుండి ఎం. అక్షయ, ఎన్. గీతాంజలి, ఎం. రిషిత, ఆర్. సాత్విక, కే. శివాని లను ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఆర్‌బీఎం జూనియర్ కాలేజీని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

**సూర్యకోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని పీఆర్‌బీఎం జూనియర్ కాలేజీని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత సందర్శించారు. ఈ సందర్భంగా కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవకర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ కూడా పాల్గొన్నారు.కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, భద్రతా చర్యలు మరియు పరీక్షల నిర్వహణ విధానాన్ని అధికారులు సమీక్షించారు. కేంద్రంలో క్రమశిక్షణతో పాటు పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్న తీరును వారు ప్రశంసించారు.విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కళాశాల యాజమాన్యానికి అధికారులు సూచించారు. పరీక్షా నిర్వహణ సంతృప్తికరంగా ఉందని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారం తో బోరింగ్ ఏర్పాటు

**సూర్య కొడిమ్యాల**



కొండాపూర్ గ్రామంలోని ఒడ్డర కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోరింగ్ పాయింట్ మంజూరు చేయడం జరిగింది. సామంతుల గంగవ్వ గుండు రాజ్ కుమార్ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం బోరింగ్ పనులు చేపట్టారు.బోరింగ్ ఏర్పాటు ద్వారా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు.

## - విస్డం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్సై పృథ్విధర్ గౌడ్.

**సూర్య చిగురుమామిడి**




చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ డిపెన్సివ్ డ్రైవింగ్ లో భాగంగా రోడ్డు ప్రమాదాల గురుంచి అవగాహన కల్పిస్తూ, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని,చిన్న పిల్లలకు,మేజర్ కానీ వాళ్లకు వాహనాలు ఇచ్చిన,వారు వాహనాలు నడిపిన వారి తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వివరించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు తప్పవని చిరుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలియజేశారు.విద్యార్థులందరు మంచి ప్రవర్తనను అలవరుచుకుంటు,బాగా చదువుకుంటూ,నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీయడమే ఎస్ ఎల్ సి..

## - జనరల్ మేనేజర్ గోపాలరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్టూడెంట్ లెడ్ కాన్ఫిరెన్స్ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నారాయణ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాలరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసి వారిలోని ప్రతిభను మెరుగుపరచడానికి ఎస్ఎల్ సి కార్యక్రమం చక్కటి వేదికలాగా తోడ్పడుతుందని తెలిపారు.అంతేకాకుండా పిల్లల యొక్క కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయని రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన కార్యక్రమాలతో అందరి ముందు ఉంటామని తెలుపుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన నారాయణ పాఠశాలల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డీజీఎం వెంకటరమణారెడ్డి,ఏజీఎం చైతన్య రావు,ఆర్ ఐ చీటీ సత్యం రావు,ప్రిన్సిపల్ శాంతి కిరణ్,అకాడమిక్ డీన్,వైస్ ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**ఎండపల్లి సూర్య**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా చేపట్టిన తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్, క్యాంపెయిన్‌లో భాగంగా గోడిశెలపేట గ్రామంలో నిర్వహించిన డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు,ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు , ప్రజలు తప్పకుండా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, వేగ పరిమితులను పాటించడం, సీటు బెల్ట్ వినియోగం, మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించడం వంటి అంశాలపై వివరించారు. అలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, ఇతర వాహనదారులను గౌరవిస్తూ సురక్షితంగా ప్రయాణించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ కందికట్ల అమృత రాజేశం,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పలు గ్రామాల్లో పలువురిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. లొంకకేసారం గ్రామంలో ఎండి. జావిద్ చెయ్యి విరుగగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. కలవచర్ల గ్రామంలో మల్యాల రాధమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.సెంటినరీ కాలనీలో విష్ణుభక్తుల శంకరయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# చిన్నన్న, పెద్దన్న ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామంలో అత్యంత పురాతన దేవాలయం అయిన చిన్నన్న, పెద్దన్న ఆలయంలో శ్రీ మల్లీఖార్జున, వీరభద్ర స్వామి, నల్ల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాన, కల్యాణమహోత్సవాలను ఆలయ కమిటీ, గ్రామపంచాయతీ అధ్వర్యంలో అత్యంత వైభంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారి విగ్రహాలను వేదాపండితుల మంత్రోచ్చరణాలతో పాటు ఒగ్గు పూజారుల ఆటపాటలతో పూజలు చేసి హోమం నిర్వహించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఆరె కుల యూత్ సభ్యులు అన్నదానం కార్యక్రమాన్ని చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తక్కళ్ల ఎల్లారెడ్డి, ఆదర్శ సోసైటీ చైర్మన్ ముత్యాల కిషన్రెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, కార్యదర్శి ముదాం సతీష్, మాజీ సర్పంచ్ కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి చేయూతగా 99 ట్రస్ట్

## - రూ.22 వేల నగదు, రైస్ బ్యాగ్స్ అందజేత

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఇటీవల తల్లితండ్రులను కోల్పోయిన బాధిత కుటుంబానికి 99 ట్రస్ట్ అండగా నిలిచింది.బాధిత కుటుంబానికి 22 వేల నగదుతో పాటు 50 కిలోల రైస్ బ్యాగ్ లను 99 ట్రస్ట్ సభ్యులు గురువారం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 99 ట్రస్ట్ సభ్యులు నీలం శేఖర్, సుమన్ పంతులు మాట్లాడుతూ, ఇలాంటి సమయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. చిన్న సహాయం కూడా వారికి పెద్ద భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, వార్డ్ సభ్యులు విజయ్, మమత, గంగయ్య, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మహేష్, పర్శరాములు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ వాసుల నీటి సమస్యను తీర్చండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



పెద్దూర్ డబల్ బెడ్ రూమ్ నీటి సమస్యను తీర్చమని బుధవారం రోజున వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శీనన్నను కలిసి తమ కాలనీకి రెండు బోర్లు వేయించి తమ నీటి సమస్యను తీర్చమని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ డబుల్ బెడ్రూమ్స్ స్థిరనివాసుల మౌలిక వసతులలో భాగమైన నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు వచ్చినప్పుడు సరిపడేశీత రావటం లేదని భగీరథ నీళ్లు రానీయెడల నీటి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.మా యందు దయతలచి ప్రభుత్వం తరఫున రెండు బోర్లు మంజూరు చేయగలరని ప్రభుత్వ విప్ ఆది శీనన్నకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రచ్చ రాహుల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

## - ఎస్సై కిరణ్ కుమార్

**సూర్య పెగడపల్లి**

రోడ్డు భద్రత నియమాలు వాహనదారులు ప్రతి ఒక్కరు పాటించాలని పెగడపల్లి ఎస్సై ఈ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాహనాదారులు వాహ నాలు నడిపేటప్పుడు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ట్రాఫిక్ నిబంధన ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలు సరిగా కలిగి ఉండాలని,. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నీటి వేళలో కౌన్సిలర్ చేయూత...

## - 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం సహాయం...

**సూర్య,వేములవాడ**

వేములవాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన తిప్పర్తి మాధవచారి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. అద్దె ఇంట్లో నివసిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న మాధవచారి ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ విషాద సమయంలో 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి వైకుంఠధామంలో బస ఏర్పాట్లు చేయించారు. అంతేకాక, లయన్స్ క్లబ్ నిర్వాహకులతో సంప్రదించి స్వయంగా దగ్గరుండి ఫ్రీజర్ బాక్స్‌ను కుటుంబ సభ్యులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నారు. గురువారం జరిగిన అంత్యక్రియల ఏర్పాట్లన్నీ స్వయంగా పర్యవేక్షిస్తూ, దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం విశేషం. తిప్పర్తి ఎల్లవ్వకు సుమారు రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేసి, భోజన సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ, “నా వార్డు ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తాను” అని తెలిపారు. ఆపద సమయంలో అండగా నిలిచిన ఈ సహాయం పట్ల స్థానిక వార్డు



ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో ప్రజల పక్కన నిలిచిన వాడే నిజమైన నాయకుడని అభినందించారు.

# లక్ష్మీ నరసింహుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## - నేడు స్వామివారి కల్యాణం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్రావుపేట సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీనాగపెల్లి లక్ష్మీ నర్సింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటినుంచి మార్చి 4వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగనున్నాయి. శుక్రవారం ఉదయం 6గంటల నుంచి జగన్నాథ పీఠ మంగళాశాసనములతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 6:35 గంటలకు వసంతోత్సవం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణమహోత్సము అంగరంగ వైభవంగా కనుల పండువగా నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. జాతర ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, వారి సౌకర్యార్థం తాగునీరు, వాహన పార్కింగ్ స్థలం,టాయిలెట్లు,విద్యుత్ లైట్స్ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నైనాల అజయ్ పేర్కొన్నారు. స్వామివారి కళ్యాణం, రథోత్సవం, ఉద్వాసన పూజ కార్యక్రమాలను ప్రధాన అర్చకులు విష్ణు వర్ధనా చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి...బొల్గం నాగరాజు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశం కోసం ధర్మం కోసం..దేవతల కోసం అని మాట్లాడే బండి సంజయ్ చిన్న బోనాల పోచమ్మ దేవాలయం అభివృద్ధికి నిధులు ఎందుకు కేటాయించడం లేదో సమాధానం చెప్పాలని మాజీ కౌన్సిలర్ బొల్గం  నాగరాజు డిమాండ్ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదో వార్డు చిన్న బోనాలలోని పోచమ్మ దేవాలయం వద్ద మాజీ కౌన్సిలర్,గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. పోచమ్మ దేవాలయం అభివృద్ధికి పది లక్షల నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీని బండి సంజయ్ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బొల్గం నాగరాజు మాట్లాడుతూ చిన్న బోనాల గ్రామస్తులకు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ 10 లక్షల అప్పు ఉన్నాడని వెంటనే చెల్లించాలని కోరారు. 2014 మే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చిన్నబోనాల ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పోచమ్మ దేవాలయం ప్రహరీ గోడ,అభివృద్ధి కోసం పది లక్షల కేటాయిస్తామని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 82 బూతులలో చిన్న బోనాల రెండు బూతులు అత్యధిక మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత పలుమార్లు బండి సంజయ్ ని కలిసి నిధులు కావాలని అడిగితే నెల రెండు నెలల్లో ఇస్తామంటూ మాట తప్పుతున్నాడని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం దేవతల కోసం మాట్లాడే బండి సంజయ్ చిన్న బోనాల పోచమ్మ దేవాలయానికి 10 లక్షలు ఎప్పుడు విడుదల చేస్తారో సమాధానం చెప్పాలన్నారు. పది రోజుల్లో నిధులు విడుదల చేయాలని లేకుంటే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని నాగరాజు హెచ్చరించారు.

# తెలంగాణ క్రీడా పాఠశాలలో ప్రవేశాల ఎంపిక కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కరీంనగర్**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేయునది ఏమనగా, తెలంగాణా రాష్ట్ర క్రీడల పాటశాల లో 2026-27 విద్యా సంవత్సరంనకు 4వ తరగతిలో ప్రవేశము పొందుకోనుటకు గాను ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు/బాల,బాలికలు నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది ఆసక్తి మరియు అర్హత గల వారు వెబ్ సైట్ లో: https://tgss.telangana.gov.in/. ముందుగా ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని మండల స్థాయి మరియు జిల్లా స్థాయి సెలెక్షన్స్ లో పాల్గొనగలరని మరియు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ తేది: 26-02-2026 నుండి 04-03-2026 వరకు ఉంటుందని ఈూా శ్రీనివాస్ తెలియజేశారు.

పైన తెలిపిన ఆన్ లైన్ రిజిస్టేషన్ చేసుకునే వారు ఈ క్రింది అర్హతలు కలిగిఉండాలి.

1) 4.వ తరగతిలో ప్రవేశం పొందగోరు విద్యార్థినీ విద్యార్థులు / బాలబాలికలు తేదీ: 01-09-2017 నుండి 31-08-2018 మధ్య జన్మించి ఉండాలి.

మూడు అంచెల్లో ఎంపిక ప్రక్రియ

తెలంగాణా లో ఉన్న క్రీడా పాఠశాలలకు మూడు అంచెల్లో ఎంపిక విధానం ఉంటుంది. 13 మార్చి నుండి 17 మార్చి వరకు మండల స్థాయి ఎంపిక, మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 28 మార్చి నుండి 1 ఏప్రిల్ వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో 27 ఏప్రిల్ నుండి 01 మే వరకు ఎంపిక జరుగుతుంది. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు. మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహిస్తారు. కావలసిన సర్టిఫికెట్స్: వయసు దృవీకరణ పత్రం, 3 వ తరగతి స్టడీ సర్టిఫికెట్,3 వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, 5 ఫోటోలుమిగితా వివరాల కొరకు 9704061725. 8008326913, 9640967943 నెంబర్ లని సంప్రదించగలరాని జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి తెలియజేశారు.

# ఘనంగా పోచమ్మ బోనాలు.

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బోజన్నపేటలో గురువారం యాదవ సంఘం ఆద్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మల్లిఖార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా మొదట పోచమ్మ బోనాలతో మహిళలు డప్పు చప్పుళ్ళతో ఊరగింపుగా  తరలివెళ్లారు. ఆలయానికి చేరుకుని మల్లిఖార్జున స్వామికి బోనాలు సమర్పించారు. చల్లంగా చూడాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో యాదవ సంఘం నాయకులు, సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో  చిన్నారులకు అన్నప్రాసన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కొలనూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో  చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆరు నెలలు పూర్తి చేసుకున్న శిశువులకు    సర్పంచ్ అరవింద్ రావు అన్నం తినిపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల ద్వారా తల్లులు, శిశువులకు అందుతున్న పోషకాహారం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అలాగే 3 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను ప్రాథమిక పాఠశాలకు పంపించి విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్  బాబు, అంగన్వాడి టీచర్లు  గ్రామస్థులు పాల్గొన్నారు. .

# వైభవంగా శ్రీ సుదర్శన హోమ కార్యక్రమం

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలోని వెదిర గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం దేవాలయంలో వేద పండితులు శ్రీధర్ ఆచార్యులు మధుసూదనాచారి విజయసారథి ఆచార్య ,వెంకటరమణ ఆధ్వర్యంలో స్వామివారి శ్రీ సుదర్శన హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ఆరాధన, సహస్ర నామార్చన, ద్రావిడ వేద పారాయణం, పూర్ణాహుతి, ద్రావిడ వేద శాత్తుమర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవ నిర్వహకులు బీరెడ్డి సుమన ప్రేమ్ సాగర్ రెడ్డి, డాక్టర్ సుప్రజా, డాక్టర్ అజయ్ కుమార్ రెడ్డి ,గుర్రాల సుష్మిత త్రినాథ్ రెడ్డి ,ఉమ్మెత్తల సుధా వెంకటరమణారెడ్డి లతోపాటుగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజేందర్ రావు ,మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి లతోపాటుగా గ్రామ పెద్దలు ,మహిళలు, భక్తులు ,గ్రామస్తులు పాల్గొన్నారు . కాగా శుక్రవారం  శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాలు పంచుకోవలసినదిగా నిర్వాహకులు కోరారు.



# 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

## - ముగ్గురిపై కేసులు నమోదు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ రూరల్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో మొత్తం సుమారు 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పేదలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసి తరలిస్తున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు. గురువారం అందిన సమాచారంపై బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలో



ఒక ఆటోలో సుమారు 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా కిసాన్ నగర్‌కు చెందిన గంట మల్లేశ్, గంట లక్ష్మీరెడ్డిలను పట్టుకున్నారు. పంచనామా నిర్వహించి వారిని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం మధ్యాహ్నం 12:50 గంటలకు రాజరాజేశ్వర కాలనీ, అరిపల్లిలోని ఒక షెడ్లో సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని రేతుర్తి గ్రామానికి చెందిన పత్తి స్వామి అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రూరల్ పోలీసులకు అప్పగించారు. అతనిపై కూడా కేసు నమోదు చేశారు. తదుపరి మధ్యాహ్నం 3:50 గంటలకు బొమ్మకల్, కిష్టానగర్ ప్రాంతంలోని ఒక గోదాంలో సుమారు 39 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శివనాధుని సత్యనారాయణ, పుల్లం సత్తయ్యలు అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి




టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కూడా కేసులు నమోదు చేశారు. మొత్తం సుమారు 70 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్మేందుకు ప్రయతిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఈ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. స్వాధీనం చేసిన బియ్యాన్ని తదుపరి విచారణ నిమిత్తం విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.